ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 120 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | సోమవారం 5 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 120 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | MON 5 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే
# పనులు ప్రారంభించాం

- భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం
- వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం
- రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు



పెన్ పవర్ డెస్క్:భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుం దని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటా మని ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.



## మా పునాది వల్లే ఈ మైలురాయి

### భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్

- భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్
- ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి అని వ్యాఖ్య
- మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి
- వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్

పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు.

వివరాలు 2లో..

## మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన.. చర్చలతోనే పరిష్కారమని సూచన




- వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసిన అమెరికా సైన్యం
- నార్కో టెర్రరిజం ఆరోపణలపై విచారణకు న్యూయార్క్‌కు తరలింపు
- తాత్కాలిక అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ నియామకం
- వెనిజులా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం
- చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు

వివరాలు 2లో..

## ఏఐ 'గ్రోక్'పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు



- 'గ్రోక్' ఏఐతో అశ్లీల కంటెంట్ వ్యాప్తిపై కేంద్రం సీరియస్
- ఎలాన్ మస్క్ 'ఎక్స్' యాజమాన్యానికి 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
- చట్టవిరుద్ధ కంటెంట్‌ను తొలగిస్తున్నామని స్పష్టం చేసిన ఎక్స్
- నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తామన్న యాజమాన్యం

వివరాలు 2లో..

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం... మంత్రి నారా లోకేశ్ స్పందన




- భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో విజయవంతంగా తొలి విమానం ల్యాండింగ్
- ఢిల్లీ నుంచి వచ్చిన విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అధికారులు
- రన్‌వే, సిగ్నలింగ్ వ్యవస్థలను పరీక్షించేందుకు ట్రయల్ రన్ నిర్వహణ
- 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్న మంత్రి లోకేశ్
- వచ్చే 4-5 నెలల్లో సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు

వివరాలు 2లో..

## బ్రెయిన్ డెడ్ బాలుడి అవయవదానం... కుటుంబాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

- రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన 15 ఏళ్ల బాలుడి అవయవదానం
- ఐదుగురికి ప్రాణం పోసిన బాలుడి కుటుంబానికి సీఎం చంద్రబాబు ప్రశంస
- వారి నిర్ణయం ఎంతో ఆదర్శనీయమన్న ముఖ్యమంత్రి
- గుండె మార్పిడి చేసిన తిరుపతి పద్మావతి ఆసుపత్రి వైద్యులకు అభినందనలు

వివరాలు 2లో..






## భోగాపురం కల సాకారం.. ల్యాండైన తొలి విమానం

- విజయవంతంగా పూర్తయిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్
- విమానంలో ప్రయాణించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- 96 శాతానికి పైగా పూర్తయిన ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు
- జూన్ 26న విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు

పెన్ పవర్ డెస్క్:విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఇవాళ ఉదయం 10.15 గంటల సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఇక్కడి రన్‌వేపై దిగింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ తదితరులు ప్రయాణించారు.అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయినట్లు నిర్మాణ సంస్థ

వివరాలు 2లో..

## పోలవరంపై ఏపీతో న్యాయపోరాటం... సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం

- పోలవరం విస్తరణపై ఏపీకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించిన తెలంగాణ
- గోదావరి జలాల్లో తమ వాటా కోసం న్యాయపోరాటానికి సిద్ధం
- ముంబైలో సీనియర్ న్యాయవాదితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ భేటీ
- అక్రమ విస్తరణ పనులు ఆపాలని పిటిషన్‌లో విజ్ఞప్తి
- ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు నిలిపేయాలని కోరిన తెలంగాణ



వివరాలు 2లో..

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా



- రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం
- కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం

వివరాలు 2లో..

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

- వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్
- క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ
- భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### స్టాలిన్...విజయ్..మధ్యలో కాంగ్రెస్

తమిళనాడులో రాజకీయం రసవత్తరంగా ఉండబోతోందా అంటే జరుగుతున్న పరిణామాలు చూస్తే అదే అనిపిస్తోంది అంటున్నారు. ఈ ఏడాది మే నెలలో తమిళనాడు శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రెండోసారి గెలిచి తన అధికారాన్ని నిలబెట్టుకోవాలని డీఎంకే చూస్తోంది. ఇక డీఎంకే కూటమిలో కాంగ్రెస్ వామపక్షాలు ఇతర చిన్న పార్టీలు ఉన్నాయి. 2021 ఎన్నికల్లో ఈ పార్టీలు అన్నీ కలసి అత్యధిక సీట్లను గెలుచుకున్నాయి. ఈసారి కూడా అదే మ్యాజిక్ ని రిపీట్ చేయాలని డీఎంకే అధినేత ముఖ్యమంత్రి స్టాలిన్ భావిస్తున్నారు. అయితే అయిదేళ్ల పాటు అధికారంలో ఉండడంతో యాంటీ ఇంకెంబెన్సీ అన్నది ఉండబోతోంది. దాంతో పాటుగా కొత్తగా సినీ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం టీవీకే పార్టీ కూడా దూసుకుని వస్తోంది. ఇక బీజేపీ అన్నాడీఎంకే కూడా ఒక స్ట్రాంగ్ ఫోర్స్ గా ఉంది. ఈ నేపథ్యంలో ఓట్ల చీలిక వల్ల ఎవరికి లాభం అన్నది కూడా తెలియడం లేదు అని విశ్లేషణలు ఉన్నాయి.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా :**

తమిళనాడులో స్టార్ హీరోగా ఎంతో పాపులారిటీ కలిగిన విజయ్ టీవీకే పార్టీ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా ఈసారి ఎన్నికల్లో ఉండబోతోంది అని అంటున్నారు. విజయ్ పార్టీతో చెలిమి కోసం బీజేపీ అన్నా డీఎంకే చేయని ప్రయత్నాలు లేవు, గత ఏడాది అక్టోబర్ లో విజయ్ సభలో 40 మందికి పైగా జనాలు చనిపోవడంతో ఆ ఘటన మీద విజయ్ పార్టీ ఇబ్బందులు ఎదుర్కొంది. ఆ సమయంలో బీజేపీ అన్నా డీఎంకే మద్దతుగా నిలిచాయి. అయితే టీవీకే అయితే మొదటి నుంచి బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉంటోంది. ద్రవిడ భావజాలంతోనే ఆ పార్టీ ముందుకుస్ సాగుతోంది. పైగా తమిళనాడులో ద్రవిడ భావజాలం బలంగా లేదని దానిని కొనసాగించే విషయంలో డీఎంకే అన్నా డీఎంకే రెండూ ఫెయిల్ అయ్యాయన్నది టీవీకే ప్రధాన విమర్శగా ఉంది. దాంతో బీజెపేఎ అన్నా డీఎంకే కూటమి వైపు టీవీకే చేరేది ఉండదని ఆంతా అనుకుంటున్నారు.

**అనూహ్యంగా కాంగ్రెస్ :**

అయితే ఇపుడు మరో కొత్త విషయం చర్చకు వస్తోంది. అదేంటి అంటే టీవీకే కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటుందని. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ఉంది. తమిళనాడులో డీఎంకే తో కాంగ్రెస్ ఉంది. మరి విజయ్ పార్టీ టీవీకేకి దీనిలో ఎక్కడ చోటు అన్న ప్రశ్న అయితే ఉండనే ఉంది. కానీ రాజకీయాల్లో కాదేదీ అనర్హం అన్నట్లుగా ఇపుడు టీవీకే పార్టీ ఆలోచనలు ఉన్నాయని అంటున్నారు. ఒంటరిగా పోటీ చేస్తే అధికారంలోకి రావడం కష్టమన్న ఆలోచన కూడా ఆ పార్టీకి ఉంది. దాంతో జాతీయ స్థాయిలో విపక్షంలో పెద్ద పార్టీగా ఉన్న కాంగ్రెస్ తో చేతులు కలిపితే ఎలా ఉంటుంది అన్నదే టీవీకే ప్రస్తుతం సాగుతున్న చర్చగా చెబుతున్నారు.

**కీలక వ్యాఖ్యలతో :**

ఇక టీవీకే జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్న గెరాల్డ్ తాజాగా చేసిన కీలక వ్యాఖ్యలే దీనిని సంకేతం అని అంటున్నారు. ఆయన టీవీకే కాంగ్రెస్ సహజ మిత్రులు అన్నట్లుగా వ్యాఖ్యానించారు. రెండు పార్టీలూ లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని కూడా ఆయన చెబుతూనే మతతత్వానికి తాము వ్యతిరేకమని బీజేపీకి పరోక్షంగా దూరం అన్నట్లుగా చెప్పేశారు. అంతే కాకుండా తమ నాయకుడు విజయ్ అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి మిత్రులు అని కూడా గెరాల్డ్ చెప్పడం విశేషం.

**డీఎంకే సంగతేంటి :**

అయితే విజయ్ పార్టీ టీవీకే కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని పనిచేయడానికి తమకు అభ్యంతరం లేదన్నట్లుగా గట్టి సంకేతాలు పంపించారు. అదే సమయంలో స్థానిక కాంగ్రెస్ నేతలతో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించుకోవాలని ఆయన అంటున్నారు. అంటే తమిళనాడులోని కాంగ్రెస్ నేతలు అయితే డీఎంకేతో ఉంటున్నారు. పొత్తు వారితోనే అని కూడా చెబుతున్నారు. అందుకే జాతీయ నాయకత్వం మీదనే భారం వేస్తూ బంతిని ఆ వైపుగా గెరాల్డ్ నెట్టారు అని అంటున్నారు. బీజేపీ అన్నా డీఎంకే పార్టీల మధ్య పొత్తు ఉంది. బీజేపీకి జాతీయ స్థాయిలో అధికార బలం ఉంది, అన్నా డీఎంకే కి లోకల్ గా పట్టుంది. క్యాడర్ బేస్ ఉంది. దాంతో పాటుగా సహజంగా అధికార పార్టీ వ్యతిరేకత వారికే మళ్ళుతుంది. విజయ్ టీవీకే ఒంటరిగా పోటీ చేస్తే బీజేపీ అన్నా డీఎంకే కి లబ్ది కలుగుతుందని డీఎంకే వ్యతిరేక ఓట్ల కంటే బీజెపీ వ్యతిరేక ఓట్లనే టీవీకే చీలుస్తుంది అన్న విశ్లేషణ ఉంది. దాంతోనే కాంగ్రెస్ తో పొత్తుకు టీవీక ఆసక్తి చూపుతోంది అని అంటున్నారు. చూడాలి మరి కాంగ్రెస్ ఆలోచన ఏమిటో. అటు స్టాలిన్ బలమైన మిత్రుడిగా ఉన్నారు, ఆయనను కాదని కాంగ్రెస్ విజయ్ పార్టీ టీవీకే వైపు వస్తుందా అన్నదే పెద్ద ప్రశ్న.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం...
# మంత్రి నారా లోకేశ్ స్పందన

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు. విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో,

ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014-19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు.

సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4-5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# పోలవరంపై ఏపీతో న్యాయపోరాటం...
# సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం

గోదావరి నదీ జలాల్లో తమకు దక్కాల్సిన వాటా విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులను తాము అంగీకరించలేది లేదంటూ, సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయ నిపుణులతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టును వ్యతిరేకించేందుకు న్యాయపరమైన చర్యలను తెలంగాణ ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వితో భేటీ అయ్యారు. కోర్టులో రాష్ట్రం తరపున సమర్థవంతమైన,

బలమైన వాదనలు వినిపించాలని వారు న్యాయ నిపుణులను కోరారు. అవసరమైన అన్ని పత్రాలు, ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం కార్యాలయం అప్రమత్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. చట్టబద్ధమైన అనుమతులు లేకుండా పోలవరం ప్రాజెక్టును బనకచర్ల లేదా నల్లమల సాగర్‌తో అనుసంధానించే విస్తరణ పనులను ఏపీ ప్రభుత్వం చేపడుతోందని పిటిషన్‌లో ఆరోపించింది. ఈ పనులను తక్షణమే ఆపాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని కోరింది. ఆమోదించిన అసలు డిజైన్ ప్రకారమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరగాలని స్పష్టం చేసింది. తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నల్లమల సాగర్ ప్రాజెక్టు నివేదికలను

పరిశీలించడాన్ని కూడా పిటిషన్‌లో తప్పుబట్టింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘించి ఏపీ ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేస్తోందని, ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు, ఆర్థిక సహాయం నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ పిటిషన్ త్వరలో సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.

## బ్రెయిన్ డెడ్ బాలుడి అవయవదానం...
## కుటుంబాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి అవయవాలను దానం చేసి, ఐదుగురికి ప్రాణం పోసిన కర్నూలు జిల్లాకు చెందిన కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా అభినందించారు. ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆదర్శనీయమని, సమాజానికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు చెందిన 15 ఏళ్ల బాలుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయ్యాడు. ఈ విషాద సమయంలోనూ ఆ బాలుడి కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకొచ్చి అవయవదానానికి అంగీకరించారు. వారి నిర్ణయం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఐదుగురికి కొత్త జీవితం లభించింది. ఈ గొప్ప త్యాగం గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ కుటుంబాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఇదే సమయంలో, తిరుపతిలోని శ్రీ పద్మావతి హృదయాలయ వైద్యులను కూడా సీఎం అభినందించారు. గుండె జబ్బుతో బాధపడుతున్న ఒక యువతికి విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స చేసినందుకు వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం
## గట్టిగా ప్రయత్నిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి.

సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## ఏఐ 'గ్రోక్'పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్)కు భారత ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎక్స్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) టూల్ 'గ్రోక్' ద్వారా అశ్లీల, అసభ్యకర కంటెంట్ సృష్టి, వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించింది. దీనిపై 72 గంటల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేసింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'గ్రోక్' లేదా ఎక్స్ఏఐ (IAI)కి చెందిన ఇతర సర్వీసులను దుర్వినియోగం చేసి అశ్లీల, నగ్న, అసభ్యకరమైన కంటెంట్‌ను హోస్ట్ చేయడం, ప్రచురించడం, షేర్ చేయడం వంటివి జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ నోటీసులో పేర్కొంది. కేంద్రం ఆదేశాలపై ఎలాన్ మస్క్‌కు చెందిన 'ఎక్స్ కార్ప్' ఆదివారం స్పందించింది. తమ ప్లాట్‌ఫామ్‌పై చట్టవిరుద్ధమైన కంటెంట్‌కు, ముఖ్యంగా చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్ (జూఎావీ)కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటూనే ఉన్నామని తెలిపింది. అవసరమైతే స్థానిక ప్రభుత్వాలు, చట్ట అమలు సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని 'ఎక్స్ సేఫ్టీ' విభాగం వెల్లడించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కోసం 'గ్రోక్'ను వాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని

మస్క్ చేసిన పోస్టుకు 'ఎక్స్ సేఫ్టీ' బదులిచ్చింది.

నిబంధనలు పాటించని పక్షంలో ఐటీ చట్టం,బీఎన్ఎస్, ఇతర చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్రం హెచ్చరించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కాకుండా 'గ్రోక్' సాంకేతిక, పాలనాపరమైన ఫ్రేమ్‌వర్క్‌లను సమగ్రంగా సమీక్షించాలని కూడా ఎక్స్‌ను ఆదేశించింది. ఆదేశాలను పాటించకపోతే ఐటీ చట్టంలోని సెక్షన్ 79 కింద లభించే 'సేఫ్ హార్బర్' రక్షణను కోల్పోవాల్సి వస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## వెనెజువెలాపై అమెరికా దాడి... కాంగ్రెస్ పార్టీ స్పందన

వెనెజువెలాలో చోటుచేసుకున్న పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా బలగాలు అదుపులోకి తీసుకోవడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. ఆదివారం నాడు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "గత 24 గంటల్లో వెనెజువెలాకు సంబంధించి అమెరికా తీసుకున్న చర్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. సుస్థిరమైన అంతర్జాతీయ చట్టాలను ఏకపక్షంగా ఉల్లంఘించలేరు" అని పేర్కొన్నారు. శనివారం వెనెజువెలా రాజధాని కారకాస్‌పై అమెరికా సైనిక దళాలు భారీస్థాయిలో దాడి చేసి, అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నాయి. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు. తాత్కాలికంగా, వెనెజువెలా పాలనను తామే చూసుకుంటామని కూడా ఆయన స్పష్టం చేశారు. కొన్ని నెలలుగా కొనసాగుతున్న సైనిక సన్నాహాల తర్వాత అమెరికా డెల్టా ఫోర్సెస్ ఈ ఆపరేషన్ నిర్వహించాయి. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నార్కో-టెర్రరిజం వంటి తీవ్రమైన ఆరోపణలపై క్రిమినల్ విచారణ నిమిత్తం మదురోను న్యూయార్క్‌కు తరలించారు. అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆయనపై దాఖలు చేసిన అభియోగపత్రాలను బహిర్గతం చేసిన తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. శనివారం రాత్రి ఆయన న్యూయార్క్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ స్పందనకు సమాంతరంగా, వామపక్ష పార్టీలు కూడా అమెరికా చర్యను తీవ్రంగా ఖండించాయి. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆదివారం నిరసన చేపట్టాయి. వెనెజువెలాపై అమెరికా సైనిక దురాక్రమణకు పాల్పడిందని సీపీఎం నాయకత్వం ఆరోపించింది. ఆ దేశంలోని చమురు వనరులను చేజిక్కించుకోవడానికే అమెరికా ఈ దాడికి పాల్పడిందని నిరసనకారులు ఆరోపించారు. మరోవైపు, వెనెజువెలాలో తాజా పరిణామాలు ఆందోళన కలిగించే విషయమని భారత ప్రభుత్వం పేర్కొంది.

## భోగాపురం కల సాకారం..
## ల్యాండైన తొలి విమానం

- మొదటి పేజి తరువాయి

జీఎంఆర్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని జూన్ 26న అధికారికంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఈ టెస్ట్ ఫ్లైట్ విజయవంతం కావడంతో త్వరలోనే ఈ ప్రాంతం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

- మొదటి పేజి తరువాయి

ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. "నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## మా పునాది వల్లే ఈ మైలురాయి

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, "మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం" అని వివరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన..
## చర్చలతోనే పరిష్కారమని సూచన

వెనిజులాలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అమెరికా డెల్టా దళాలు శనివారం అరెస్ట్ చేశాయి. వెనిజులాలోని ఓ సైనిక స్థావరంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం వారిని యుద్ధనౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించాయి. మదురోపై అమెరికా తీవ్రమైన నార్కో టెర్రరిజం ఆరోపణలు మోపింది. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, భారీ పరిమాణంలో కొకైన్‌ను అమెరికాకు తరలించారని ఫెడరల్ కోర్టులో అభియోగాలు దాఖలు చేశారు. 1999 నుంచి 2025 వరకు సాగిన ఈ అక్రమ రవాణాకు మదురో నాయకత్వం వహించారని యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించారు. ఈ కేసులో మదురో భార్య, కుమారుడితో పాటు పలువురు ఉన్నతాధికారుల పేర్లను కూడా చేర్చారు. ప్రస్తుతం మదురో న్యూయార్క్‌లోని ఫెడరల్ జైలులో ఉన్నారు. మదురో అరెస్ట్ నేపథ్యంలో వెనిజులా సుప్రీంకోర్టు ఆదివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ పరిపాలనలో అంతరాయం కలగకుండా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమించింది. దేశ సమగ్రత, పరిపాలనా కొనసాగింపునకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోర్టు పేర్కొంది.

**వెనిజులా పరిణామాలపై భారత్ ఆందోళన**

ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనిజులాలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపింది. సంబంధిత పక్షాలన్నీ చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. కరాకస్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

# పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**అమలాపురం, పెన్ పవర్, జనవరి 04:**ఎప్పటికీ అప్పుడు తాజా వార్తలతో ప్రజల మన్ననలు పొందుతున్న పెన్ పవర్ దినపత్రిక క్యాలెండర్ ను అమలాపురం డీఎస్పీ టి.ఎస్ఆర్.కె. ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయం లో పెన్ పవర్ పాత్రికేయులు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను డిఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా దిన పత్రిక లు నిలుస్తాయన్నారు. ప్రజా సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేయడంలో పత్రిక లు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. . డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వేగంగా దూసుకుపోతున్న దినపత్రికలకు ఆదరణ ఏమాత్రం తగ్గలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పెన్ పవర్ పాత్రికేయులు ఎం.వి.దుర్గాప్రసాద్, కె. రాజేంద్రర్ తదితరులు పాల్గొన్నారు



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ప్రధాన రహదారిపై గోతులు ప్రజలు ఇబ్బందులు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 04:**ప్రధాన రహదారి పై గోతులతో ప్రజలు, ద్విచక్రవాహనదారు, సైకిలిస్టు లు ఇబ్బందులు పడుతున్నా ఆర్. & బి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. మండలంలోని కె.పెదపూడి జడ్పీ స్కూల్ సమీపంలో ఆర్ &బి రహదారి మధ్యలో పెద్దగొయ్యి ఏర్పడింది. దీంతో బస్సులు గొయ్యి ని తప్పించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రానున్న సంక్రాంతి కి దూర ప్రాంతాలలో ఉంటున్నవారు అధిక సంఖ్యలో కోనసీమ ప్రాంతవాసులు రావడం అధిక వాహనాలు వస్తాయని సంబందిత అధికారులు రహదారిపై ఉన్న గొయ్యి ని పూడ్చాలని ప్రజలు కోరుకున్నారు..

# క్రీస్తు భోధనలు ఆచరణీయం-శాప్ డైరెక్టర్ జగదీశ్వరి



**గోపాలపురం/పెన్ పవర్, జనవరి 4**
ఏసుక్రీస్తు బోధనలు సర్వత్ర ఆచరణీయం కాదగినవి అని రాష్ట్ర క్రీడా సాధికారిక సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. పోలవరం మండలం ప్రగడపల్లి గ్రామంలో ఉన్న ఆర్సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రార్థన మందిరం పాలకుడు యేసురత్నం అధ్యక్షతన జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమానికి జగదీశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోక రక్షకుడు అన్నారు. ఆయన బోధనలు సర్వ మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. మానవ నిత్య జీవితానికి అవసరమయ్యే ఎన్నో మంచి విషయాలు బైబిల్ గ్రంథంలో పొందపరచబడి ఉంటాయన్నారు. వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించవలసిన అవసరం ఉందన్నారు. ఏసుక్రీస్తు పాపుల పాప పరిహారార్థమై మానవ లోకంలో మనిషిగా జన్మించారన్నారు. ఆయన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి అని సూచించారు. తల్లి మరియా తన కుమారుడైన యేసయ్యను ఎంతో ఉత్తమ పౌరునిగా తీర్చి దిద్దింది అన్నారు. జాలి దయ కరుణ ఓర్పు సహనం వంటి ఉత్తమ గుణాలు యేసయ్యకే సాధ్యం అని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ఆలపించిన క్రైస్తవ గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థనా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రార్థన అనంతరం శాప్ డైరెక్టర్ జగదీశ్వరిని క్రైస్తవ విశ్వాసులు పాస్టర్ యేసు రత్నం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# జనార్ధన స్వామి ఆలయానికి తరలివచ్చిన భక్తులు.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 04;**నారద ప్రతిష్ఠిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. వివిధ జిల్లాల నుంచి మరియు తణుకు, నుంచి రాజమండ్రి, సింహాచలం, మామిడాడ, ఉంద్రాజరం నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులందరికీ ఆలయ అర్చకులు స్వామివారి దర్శనానంతరం వారందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వైశిష్ట్యాన్ని, క్షేత్ర మహిమను వివరించారు.

# శ్రీరామగిరి పంచాయతీ సందర్శించిన ఏఎస్పీ హేమంత్ కుమార్ ఐపీఎస్..



**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.4 :**కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా చింతూరు సబ్‌డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,బి. హేమంత్ కుమార్ ఐపీఎస్,ఆదివారం మండలంలోని శ్రీరామగిరి పంచాయతీని సందర్శించారు.ఈ కార్యక్రమం లో వి.ఆర్.పురం ఎస్సైసంతోష్ కుమార్,పోలీసు సిబ్బంది. పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ హేమంత్ కుమార్ గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి,వారి సమస్యలు,అవసరాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో శాంతి భద్ర తల పరిస్థితి,ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై వివరాలు తెలుసుకుని,పోలీసు శాఖ ప్రజల రక్షణకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని,భరోసా ఇచ్చారు. ముఖ్యంగా యువత,మహిళలు,వృద్ధుల భద్రతపై అవగాహన కల్పిస్తూ,ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని,సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ఉద్దేశ్యం ప్రజలతో పోలీసుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడం,సమస్యలను ప్రాథమిక దశ లోనే పరిష్కరించడం అని ఆయన వివరించారు.ఈ కార్య క్రమంలో భాగంగా గ్రామంలోని పేద మరియు అవసరమైన కుటుంబాలను గుర్తించి,120 బ్లాంకెట్లు (దుప్పట్లు) ఉచి తంగా పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రజ లు హర్షాతిరేకాలతో స్వాగతించారు.పోలీసు,ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో ఇలాంటి కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని,ఏఎస్పీ హేమంత్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,స్థానిక ప్రజాప్రతినిధులు,పోలీసు సిబ్బంది,గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.



# హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**గంగవరం, పెన్ పవర్, జనవరి 4:**హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఆర్ఎస్ఎస్ విభాగ్ గోష్ ప్రముఖ కేత ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కోసూరి కాశీ విశ్వనాధ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పోతురాజు బాబు గుడి వద్ద నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మం విశిష్టత పరిరక్షణ పురాణాల విజ్ఞానం ఆవశ్యకత పై పలు అంశాలు వివరించారు. రామాయణ మహాభారతం భగవద్గీత ల గురించి వివరించారు. ఎవరు హిందూమతం విడి పరమత వైపు వెళ్లకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలుముల అక్కమ్మ బిజెపి నాయకులు సత్యనారాయణమ్మ , వెంకటేశ్వర్లు దొర, బుల్లి కొండల దొర, మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ ,మాజీ సర్పంచ్ కృష్ణవేణి, జిల్లా ప్రముఖ విశ్వనాథరెడ్డి, ఎస్ ఎస్ ఎఫ్ నాయకులు చెల్లన్న దొర, చిన్నాల దొర ,అబ్బాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలు పాటించాలి

- అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి
- గంగవరం ఎస్సై వెంకటేష్



**గంగవరం, పెన్ పవర్, జనవరి 4:**వాహనదారులు తప్పనిసరిగా రహదారి భద్రతా నియమాలను పాటించాల్సిందేనని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి ,గంగవరం ఎస్ఐ వెంకటేష్ సూచించారు. ఆదివారం రాత్రి స్థానిక వై జంక్షన్లో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తే చర్యలు తప్పవన్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పండగల నేపథ్యంలో జూద క్రీడలకు దూరంగా ఉండాలని సూచించారు. వారి వెంట గంగవరం పోలీసులు ఉన్నారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**200 మందికి వైద్య సేవలు**

**రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 4:**రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో స్థానిక సిరిగిందలపాడు గ్రామంలో రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ప్రాంగణంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు.
ఈ వైద్య శిబిరంలో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డా. రాయుడు శ్రీనివాస్, డా. ఉమామహేష్, డా. పోతుల రామారావు పాల్గొని సుమారు 200 మందికి వైద్య సేవలు అందించారు. అవసరమైన రోగులకు 75 మందికి రక్త పరీక్షలు, 5 మందికి థైరాయిడ్ పరీక్షలు, 5 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించగా, 3 మందికి ఫిజియోథెరపీ చికిత్సలు అందించినట్లు స్వామీజీ వెల్లడించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ ధర్మ వైద్యశాల ఇన్‌చార్జి స్వామి లోకమయానంద మాట్లాడుతూ రామకృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ భగవత్ చింతన కలిగి ఉండి, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ చెడు వ్యసనాలు విడిచిపెట్టి మంచి మార్గంలో నడవాలని సూచించారు.శిబిరానికి హాజరైన రోగులు, సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మిషన్ సిబ్బంది, వైద్య సేవల సమన్వయకర్త కానుమోను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు పాల్గొన్నారు.

# నేటినుండి ప్రత్యేక ఉపాధి హామీ గ్రామసభలు

**గంగవరం ,పెన్ పవర్, జనవరి 4:**ఈనెల 5వ తేదీ నుండి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టమును మార్చి వికాసిత భారత్ రోజ్గార్ అజివిక్ మిషన్ చట్టంగా మార్చిన నేపథ్యంలో చట్టంలోని అంశాలను ఉపాధి హామీ శ్రామికులకు వివరించడం జరుగుతుందన్నారు ఈ గ్రామ సభలకు ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ శ్రామికులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

# కోడిపందెం రాయుళ్లు జోరుగా ప్రచారం..



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 4:**కోరుకొండ మండలంలో జోరుగా ఈ సంవత్సరం పందెం రాయుళ్లు ప్రచారం చేస్తున్నారు. మండలంలోని కోటి, మధురపూడి, రాజవరం, గాదరాడ, గ్రామాలలో ముందుగానే పందెం రాయుళ్లు పందాలకు పందెంకోడి జోడీలు ఒప్పుకుంటునట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. ప్రధానంగా ఈ సంవత్సరం కోడిపందాలకు కారులు బుల్లెట్లు పందెం ఉంటుందని ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడవ రోజు ముగ్గుల పోటీలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 4:**తెలుగుదేశం పార్టీ సంస్కృతి సాంప్రదాయాలకు విలువ ఇస్తుందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు మూడవ రోజు ఉత్సాహంగా జరిగాయి. 21, 22, 23, 24, 25, 31 డివిజన్లలో జరిగిన ఈ ముగ్గుల పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా డివిజన్లలోని ముగ్గులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలను ఉత్సాహ పరిచేందుకే ప్రతి ఏటా తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తుమాన్నారు. సంప్రదాయాలను గుర్తు చేస్తూ ప్రజలకు చేరువగా ఉంటుందన్నారు. ప్రజల ఆనందం కోసం, సమాజంలో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే లక్ష్యమన్నారు.
నగర అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్నాయని, బ్లేడ్, గంజాయిపై కఠిన చర్యలు తీసుకొని నియంత్రించినట్లు తెలిపారు. ప్రజల భద్రత తమ బాధ్యతగా తీసుకున్నామని, రౌడీ షీట్లు ఓపెన్ చేస్తున్నామన్నారు .
మహిళల రక్షణార్థం ప్రారంభించిన మీ భద్రత మా బాధ్యత, 'మహిళ రక్షక్' కార్యక్రమం రాష్ట్రంలో ప్రత్యేకమైనదని, ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి రక్షణ కల్పిస్తారని వివరించారు. నగరంలోని ప్రతి డివిజన్లో విద్యుత్ సమస్యలతో పాటు స్థానికంగా సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. పార్కులను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆయా డివిజన్లలో సంక్రాంతి సంబరాలు అంబరానంటాయి. కోడి పందాలు, గొబ్బెమ్మలు, హరి దాసులు, భోగి మంటలతో సంక్రాంతి శోభను ముందే తీసుకువచ్చారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పర్చేజింగ్ అమౌంట్ ఎవరు జేబుల్లోకి.....





* మనీ ఆన్లైన్ ట్రావెల్ పై విచారణ చేపట్టాలన్న అంజిరెడ్డి

**వై రామవరం, పెన్ పవర్,జనవరి 4:** గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలలో గత సంవత్సరం జరిగిన ప్రైవేట్ పర్చేజింగ్ అమౌంట్ ఎవరు జేబుల్లోకి వెళ్లిందని, మనీ ఆన్లైన్ ట్రావెల్ పై పూర్తిస్థాయి విచారణ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా సంబంధిత అధికారులపై ఉందని భారత్ ఆదివాసి పార్టీ రంపచోడవరం నియోజకవర్గం ఇన్చార్జి మద్దిటి అంజిరెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలకు సంబంధించిన నిత్యవసర సరుకులు కూరగాయలు టెండర్ల ద్వారా వెండర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు. వసతి గృహాలకు ప్రతి నెల నిత్యవసర సరుకులు గిరిజన సహకార సంస్థ ద్వారా సరఫరా అవుతుంటే, కూరగాయలు, అరటి పండ్లు,కోడిగుడ్లు, కోడి మాంసం వెండర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఇంత పక్కాగా అధికారులు సరఫరా చేస్తుంటే, ప్రైవేట్ పర్చేజింగ్ దేనికని ఆయన ప్రశ్నిస్తున్నారు. ప్రైవేటు పర్చేజింగ్ పేరుతో కోట్లాది రూపాయలు చేతులు మారుతు న్నాయి అని దీనిపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి విచారణ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేట్ పర్చేజింగ్ కు సంబంధించిన నగదు ఆన్లైన్ ట్రావెల్ ద్వారా ఇద్దరు బినామీ ఖాతాలలో జమ అయిందని, అక్కడనుండి సంబంధిత ఆఫీసర్ కు చేరిందని తెలిపారు. ఈ మనీ ట్రావెల్ కు కు సంబంధించిన వ్యవహారం బయటపడే వరకు సంబంధిత అధికారులపై ఒత్తిడి తెస్తామని ఆయన అన్నారు. వసతి గృహాలలో ఉంటున్న గిరిజన విద్యార్థులకు అందవలసిన మెనూ సక్రమంగా అమలు చేయకుండా అక్రమ మార్గాలలో సంబంధిత అధికారులు కోట్లాది రూపాయలు దోచు కుంటున్నారని ఆరోపించారు. ఒక్కొక్క ఏ టి డబ్ల్యూ ఓ కు మూడేసి మండలాల బాధ్యతలు ఉండడంతో నెలకు ఒక్కసారి సంబంధిత సిబ్బందికి మీటింగ్ పెట్టి అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకుంటున్నారని ఆయన ఆరోపిస్తున్నారు.

దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించిన ఏ టి డబ్ల్యూ ఓ

గత వారం రోజుల నుండి పత్రికలలో అడ్డతీగల ఏటిడబ్ల్యూపై కథనాలు రావడంతో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారని అంజిరెడ్డి తెలిపారు. తన పరిధిలోని వసతి గృహాల వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులతో జనవరి ఒకటో తేదీన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి ఒక్క వసతిగృహం నుండి ఏ విధమైన మామూళ్లు తీసుకోలేదని లిఖితపూర్వకంగా వ్రాయించుకొని తీసుకోవడం అంటే గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుము కున్నట్టు ఉందని ఆయన ఆరోపిస్తున్నారు. ఆన్లైన్ మనీ ట్రావెల్ పై పూర్తిస్థాయి విచారణ చేస్తే ప్రైవేట్ పర్చేజింగ్ లో ఎవరెవరు హస్తముందో బయటపడుతుందని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై సహకాపరమైన చర్యలు తీసుకుని, గిరిజన విద్యార్థులకు ఖచ్చితమైన మెనూ అమలు చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అంటున్నారు.

## పంచాయతీ ఉద్యోగులకు ప్రమోషన్లు, బాధ్యతల బాధ్యతల స్వీకరణ



**ఏలూరు జనవరి 4 పెన్ పవర్:** భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామపంచాయతీ నందు గ్రేడ్- 1 పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తించిన టి. ముత్తయ్యఉంగుటూరు మండలం మండల జీ.ఎస్. డబ్ల్యూ ఆఫీసర్ గా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ గా విధులను నిర్వర్తించిన కె. వి. యస్. బి. వి. ఆర్ ఫణింద్రనాథ్ పదోన్నతి పై భీమడోలు మండల జీ.ఎస్. డబ్ల్యూ ఆఫీసర్ గా,ఎం. నాగులపల్లి గ్రేడ్ -2 పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన దాసరి బాలమణి గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి గా పదోన్నతిపై సూరప్పగూడెం పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా భీమడోలు మండల పరిషత్ కార్యాలయం లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ సిహెచ్ పద్మావతి దేవి, డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు, సూపరింటెండెంట్ శర్మ, భీమడోలు పంచాయతీ కార్యదర్శి కే వి ఎల్ తనూజ,పూళ్ళ సచివాలయం -2 కార్యదర్శి ఉమా భరత్, దుద్దేపూడి కార్యదర్శి పీవీ నారాయణ, పొలసానిపల్లి కార్యదర్శి యు జయ రామకృష్ణ, పలు పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో గ్రామ సభలు.. మైక్ తో ప్రచారం చేస్తున్న పంచాయతీ సిబ్బంది



**సీతానగరం, పెన్ పవర్ జనవరి 4:**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 5వ తేదీన

సీతానగరం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజల అవసరాలు, మౌలిక వసతులు, సమస్యలపై స్వయంగా తెలుసుకునేందుకు అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగవరం గ్రామపంచాయతీ పరిధిలోని. పంచాయతీ సిబ్బందితో గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య పంచాయతీ సిబ్బందితో గ్రామంలో మైక్ తో ప్రచారం నిర్వహించారు. సోమవారం జరగబోయే గ్రామ సభ గ్రామాల్లో ఉన్న ప్రజలు తమ సమస్యలపై వ్యవసాయ అనుబంధ, నీటి సంరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన, వ్యక్తిగత లబ్ధినిచ్చే పనులు వీటన్నిటికీ ప్రాధాన్యత ఇస్తూ గ్రామ సభలు జరుగుతాయని అన్నారు.

**పెన్ పవర్ , ఉంగుటూరు జనవరి 4:**ఈనెల ఐదవ తేదీన స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ పంచాయతీ గ్రామసభ నిర్వహించనున్నామని గ్రామస్తులందరూ పాల్గొనవలసిందిగా సర్పంచ్ కంకట పద్మలీల కోరారు. శనివారం ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామపంచాయతీ కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఉంగుటూరు మండలం బాదంపూడి లో గ్రామసభ నిర్వహణకు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ డెవలప్మెంట్ అధికారి జీవి గిరిధర్ చెప్పారు.




## అంకితభావం నిబద్ధత తో జిల్లా యువమోర్చ అధ్యక్షుని గా పత్స గోపాలకృష్ణ నియామకం.



పత్స గోపాలకృష్ణ కు అభినందనలు తెలిపిన ఈతకోట తాతాజిదువ్వా.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 04.**అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకునిగా, భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా కార్యదర్శిగా నిబద్ధతతో పనిచేసిన పత్స గోపాలకృష్ణను యువ మోర్చా జిల్లా అధ్యక్షునిగా నియమించడం హర్షనీయమని బిజెపి నాయకులు అభినందించారు. జిల్లా యువ మోర్చా అధ్యక్షునిగా నియమితులైన పత్స గోపాలకృష్ణ ను అభినందిస్తూ బిజెపి నియోజవర్గ బాధ్యులు ఈతకోట తాతాజీ తమ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏబీవీపీ నాయకునిగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారని, యువ మోర్చాజిల్లా కార్యదర్శిగా యువతను ఉత్తేజపరిచి బిజెపి బలోపేతానికి గోపాలకృష్ణ చేసిన కృషికి గుర్తింపుగా యువమోర్చా జిల్లా అధ్యక్షునిగా నియమించడం జరిగిందని, ఆ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి నియామక ఉత్తర్వులు ఇచ్చారన్నారు. తాతాజీ పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లోఎం పి గా పోటీ చేసిన దివంగత మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తరపున కష్టించి పనిచేసారన్నారు. జిల్లాలో బిజెపి మరింత పట్టిష్టం చేసేందుకు కృషి చేయాలని గోపాలకృష్ణకు సూచించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ నాయకునిగా సమస్యలు పరిష్కారం కోసం గోపాలకృష్ణ పోరాటం చేశారన్నారు. యువమోర్చా జిల్లా కార్యదర్శిగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం కోసం పనిచేశారన్నారు. యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతానికి సమన్వయంతో కృషి చేయాలని కోరారు. యువమోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పత్సాగోపాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల యువమోర్చా నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని గోపాలకృష్ణ తెలిపారు. త్వరలో జిల్లాలోని అన్ని మండలాలు యువ మోర్చా అధ్యక్షులు, కార్యవర్గాలతో సమావేశమై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఆత్మ నిర్భరభారత్ జిల్లా కో-కన్వీనర్ రామ గాని సత్యనారాయణ మాట్లాడుతూ యువమోర్చా అధ్యక్షునిగా జిల్లాలోని కార్యకర్తలతో కలిసి పార్టీ పటిష్టతకు కృషి చేయగలరని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, పెంటపాడు మండల ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల సామాజిక న్యాయం కోసం బాబు జగజ్జీవన్ రామ్ పోరాటం చిరస్మరణీయం

* ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు




**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 4:**అణగారిన వర్గాల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం భారతరత్న బాబు జగజ్జీవన్ రామ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు.

ఆదివారం గొల్లగూడెం గ్రామం హరిజన పేటలో ఏర్పాటు చేసిన భారతరత్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

అణగారిన వర్గాలకు సమాన హక్కులు, గౌరవప్రదమైన జీవితం కల్పించాలనే సంకల్పంతో ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శరణాల మాలతీ రాణి, గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాసరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి సుధీర్ పాల్గొన్నారు. అలాగే ఉంగుటూరు నియోజకవర్గానికి చెందిన జనసేన, టీడీపీ, బీజేపీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## డి ఎస్ చెరువు అభివృద్ధి కి అందరూ సహకరించాలి.

మునిసిపల్ కమిషనర్ ఏసుబాబు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 04.**తాడేపల్లిగూడెం దాదాపు అయిదారు వార్డులకు 10 గ్రామాలకు రహదారిగా ఉండే సుబ్బారావుపేట డిహెచ్ చెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. మున్సిపల్ కమిషనర్ ఏసు బాబు, జనసేన నాయకులు పర్యటించారు, డిహెచ్ చెరువు ని పరిశీలించగా చుట్టు పిచ్చి మొక్కలు, చెత్త చెదారం తో అసభ్యంగా కారంగా ఉంది అన్నారు. వెంటనే మునిసిపల్ సిబ్బందికి చెరువు ను శుభ్రం చెయ్యాలి అని ఆదేశించారు. అలాగే ఈ చెరువు ను ఎలా అభివృద్ధి పరంగా ముందుకు తీసికువెళ్లాలి అన్నది స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ తో మాట్లాడుతము అన్నారు. చుట్టూ పక్కన ఉన్న స్థానికలకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి అని, అలాగే ప్రజలు కూడా చేత్త వేయకుండా సహకరించలి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వర్తనపల్లి కాశీ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మునిసిపల్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అభినయశ్రీ కు అభినందనలు తెలిపిన జగదీశ్వరి విజయ్ దంపతులు




**గోపాలపురం, పెన్ పవర్ ,జనవరి 4:**గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన పాముల రమణమ్మ తిరుపతయ్య దంపతుల ద్వితీయ కుమార్తె అభినయశ్రీ ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఎంబిబిఎస్ సీట్ రాజమహేంద్రవరం జిఎస్ఎల్ వైద్య కళాశాలలో పొందింది.అయితే విషయం తెలుసుకున్న రాష్ట్ర క్రీడ సాధికారిత సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ లు ఆదివారం పోలవరం మండలం చేగుండపల్లిలో ఉన్న వారి క్యాంప్ కార్యాలయంలో అభినయశ్రీ ను అభినందించి ఘనంగా సన్మానించారు.అంతేకాకుండా ఆ అమ్మాయి ఎంబీబీఎస్ చదువు నిమిత్తం తక్షణ సహాయంగా పదివేల రూపాయలు అందజేశారు.అలాగే ఎంబిబిఎస్ చదువు పూర్తయ్యే వరకు సంవత్సరానికి ₹10,000 మించి ఆర్థిక సహాయాన్ని ప్రతి ఏటా అందిస్తామని జగదీశ్వరి నాయక్ దంపతులు హామీ ఇచ్చారు.అభినయశ్రీ పదవ తరగతి,ఇంటర్మీడియట్,నీట్,ఎంసెట్ పరీక్షలలో సాధించిన మార్కులను తెలుసుకుని ముందు ముందు మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు.ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం అన్నారు.అలాగే ఇంటర్మీడియట్లో డేస్కాలర్ గా ఉండి 987/1000 మార్కులు సాధించడం అలాగే ఎంసెట్లో 1750 ర్యాంక్ రావడం సామాన్యమైన విషయం కాదన్నారు.మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎంబీబీఎస్ కోర్సును దిగ్విజయంగా పూర్తి చేసుకుని మంచి వైద్యురాలిగా స్థిరపడి పేద బడుగు బలహీన వర్గాల వారికి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అభినయశ్రీకు ఈ దంపతులు సూచించారు.ఈ సందర్భంగా అభినయశ్రీ మాట్లాడుతూ చిన్న వయసు కలిగిన తనను సన్మానించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిండు నూరేళ్ల జన్మదిన వేడుకలు

* విశ్రాంత తెలుగు పండిట్, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు జగన్నాథం వండోవకు ఘన సత్కారం



**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 4:**

కైకరం గ్రామానికి చెందిన విశ్రాంత తెలుగు పండిట్, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు బ్రహ్మశ్రీ జటావల్లభుల జగన్నాథం వండోవ నిండు నూరేళ్ల జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్య బహుళ పాడ్యమి నాడు గురుదేవుల 100వ జన్మదినోత్సవాన్ని వారి స్వగృహంలో శాస్త్రోక్త విధానంలో నిర్వహించారు. జగన్నాథం గారి అభిమానులు, పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

తెలుగు భాషాభివృద్ధికి, విద్యార్థులకు చేసిన సేవలతో పాటు ఆధ్యాత్మిక ఉపన్యాసాల ద్వారా సమాజానికి విలువైన మార్గదర్శనం చేసిన జగన్నాథం గారి సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. గురుదేవుల ఆశీస్సులు అందుకోవడం తమకు అదృష్టమని అభిమానులు, శిష్యులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గురుదేవులతో కలిసి తీసుకున్న ఛాయాచిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## సంఘం నాయుడు మరణం తీరని లోటు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 03.**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరిమళ మాజీ సర్పంచ్ కీవశేవ మజ్జి సంఘం నాయుడు గారి అకాల మరణం కుటుంబానికి తీరనిలోటని మన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బిజెపి ఇంచార్జ్ తాతాజీ అన్నారు. ఎప్పుడు పార్టీ కి ముందుండి కార్యకర్తలు తో పాటు కలిసి పని చేసేవారు అని అన్నారు , పెంటపాడు మండలం జనసేన అధ్యక్షులు పుల్లా బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, మండల పరిషత్ ఎంపీపీ వెంకటలక్ష్మి, రాంప్రసాద్ చౌదరి, పెంటపాడు మండలం మహిళా అధ్యక్షురాలు సోమలమ్మ మరియు కూటమి నాయకులు తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆత్మకు సద్గతి కలగాలని అన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, త్రాగునీటి సదుపాయాలు కూటమి ధ్యేయం.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 03.**తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బోలిశెట్టి శ్రీనివాస్ ని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ నిధులతో ప్రస్తుతం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, త్రాగునీటి సదుపాయాలు వంటి కీలక పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

అలాగే రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధిని మరింత బలోపేతం చేసే విధంగా జిల్లా పరిషత్ ద్వారా చేపట్టవలసిన కొత్త పనులు, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టాల్సిన ప్రాధాన్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను సమన్వయంతో అమలు చేస్తూ, జిల్లా పరిషత్ నిధులు సద్వినియోగం అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.

## తిరుమలలో జరుగుతున్న అన్య మత ప్రచారం,అవకతవకలపై కూటమీ ప్రభుత్వాన్ని, టిటిడి తీరుని ప్రశ్నించిన మాజీ మంత్రి కొట్టు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 04.**తిరుమలలో జరుగుతున్న అన్య మత ప్రచారం, దేవాలయంలో జరుగుతున్న అవకతవకలపై కూటమీ ప్రభుత్వాన్ని, టిటిడి తీరుని ప్రశ్నించిన మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ. తిరుమలలో అవకతవకలపై ఘాటుగా స్పందించరు. తిరుమలలో మద్యం, మాంసం, బిర్యానీ విక్రయాలు, అన్యపాత ప్రచారం జరుగుతున్నప్పటికిని సరిగా స్పందించలేదంటూ టీటీడీ పాలకవర్గం కానీ, కూటమీ ప్రభుత్వం కానీ ఏ విధమైన చర్యలు తీసుకున్నది తెలియచేయాలన్నారు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ. తిరుమల వెంకటేశ్వర స్వామి అన్న దైవభక్తి ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేదని, భక్తి, భయం, విశ్వాసం కూడా లేదని దేవుడిని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడమే అలవాటుగా పెట్టుకున్నారు అంటూ చంద్రబాబు తీరుని ఎద్దేవా చేశారు.

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నివాస్ ను సత్కరించిన నాయకులు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 04:**ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జాల్లా అధ్యక్షులు లను నీయమించింది.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కొత్తూరు శ్రీనివాసుని నియమితులయ్యారు. ఈ సందర్భంగా అంబాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలాపురం వారి నివాసమునందు కలిసి అభినందనలు తెలియజేసారు. అభినందనలు తెలిపినవారిలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మాచవరపు శివన్నారాయణ, ములపర్తి మోహన రావు, అంబాజీపేట మండల శాఖ అధ్యక్షులు దొమ్మేటి వినోద్ కుమార్, బొంతు శివ తదితరులు ఉన్నారు.

# జాతీయస్థాయి గాంధీజీ సేవా పురస్కారం అందుకున్న

**శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ**



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 4:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీకి జాతీయస్థాయి గాంధీజీ సేవా పురస్కారం లభించింది.

అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు నిరంతరం అందిస్తున్న విద్య, వైద్య, ఆహార రంగాల్లో ఉచిత సేవలను గుర్తించి, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కేంద్రంగా పనిచేస్తున్న జీవన్ జాగృతి సేవా సంస్థ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేసింది. ఈ పురస్కారం ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా విశిష్ట సేవలు చేసిన వారికి ప్రదానం చేస్తారు.

ఈ సందర్భంగా డాక్టర్ మోహిత్ సీతలు మాట్లాడుతూ,

“ఈ అవార్డు మాపై మరింత బాధ్యతను పెంచింది. రాబోయే రోజుల్లో మా సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాం” అని తెలిపారు.జనవరి 1న ఉత్తరప్రదేశ్ అహ్మదాబాద్‌లో నిర్వహించనున్న అవార్డు ప్రదానోత్సవానికి అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయామని, అందువల్ల నిర్వాహకులు ఈ అవార్డును కొరియర్ ద్వారా పంపించారని స్థానిక పత్రికల విలేకరులకు వివరించారు.

## రాజవరం - పొదలాడ అభివృద్ధి పనులకు శ్రీకారం

- 3.90 కోట్ల రూపాయలతో రోడ్డు అభివృద్ధి పనులు
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 4:**రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ సమర్థవంతంగా పనిచేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.ఆదివారం రూ.3.90 కోట్ల రాష్ట్ర హైవే ప్లాన్ నిధులతో నిర్మించనున్న రాజవరం పొదాలాడ రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సంక్షేమ పథకాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి కూడా అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బొబ్బర్లంక వద్దిపర్రు రహదారి గుంతలతో అధ్వాన్నంగా మారిన నేపథ్యంలో మరమ్మతుల కోసం రూ.70 లక్షలుమంజూరయ్యాయని, జీవో రావాల్సి ఉందని తెలిపారు. అయినప్పటికీ కాంట్రాక్టర్‌ను స్వయంగా కోరడంతో సంక్రాంతి లోపు మరమ్మతులు ప్రారంభించారని చెప్పారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ రహదారిని వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని, అందుకోసం రూ.35 కోట్ల సెంట్రల్ రోడ్ ఫండ్ నిధుల మంజూరుకు ప్రయత్నాలు చేస్తున్నామని, త్వరలో అనుమతి వచ్చే అవకాశం ఉందన్నారు.

అలాగే ఆత్రేయపురం ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్న ఆత్రేయపురం ఉత్సవాలు, డ్రాగన్ పడవ పోటీలు, ఈత పోటీలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముద్దునూరు వెంకటరాజు, కాయల జగన్నాథరావు, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి 16వ వధూవరుల పరిచయ వేదిక...

**ఉత్సాహ వేడుక...**




**అమలాపురం, పెన్ పవర్, జనవరి 04:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో కోనసీమ బ్రాహ్మణ, పురోహిత, అర్చక సంఘాల ఆహ్వానం తో

ఆదివారం బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహించారు. హైదరాబాదు కు చెందిన వైష్ణవి కేటరర్స్ ఎల్.ఎల్.పి. ఆధ్వర్యంలో జరిపిన బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక ఉత్సాహంగా సాగింది. దీనికి పట్టణంలోని ఏఎస్ ఎన్ కళాశాల వేదిక అయ్యింది. వైష్ణవి కేటరర్స్ ఎల్.ఎల్.పి. ప్రసాద్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 15 రాష్ట్ర స్థాయి బ్రహ్మణ వధూవరులు పరిచయ వేదిక కు నిర్వహించామని అమలాపురం లో 16వ బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదిక నిర్వహించడం జరిగిందని వైష్ణవి కేటరర్స్ అధినేత ప్రసాద్ తెలిపారు. సామాజిక సేవా దృక్పథం తో ఈ పరిచయ వేదికలను నిర్వహిస్తున్నామని ఇందు పాల్గొన్న వధూవరుల తల్లి దండ్రులకు వధూవరుల వివరాలతో ఉన్న బుక్ లెట్ ను అందచేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వెయ్యి మంది పైగా వధూవరులు వారికి సంబంధించిన తల్లి దండ్రులు, బంధువులు, మిత్రులు స్నేహితులతో ఈ వేదిక సందడిగా మారింది. ఇందులో ఉల్లాసంగా ఉత్సాహంగా వారు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ వధూవరుల పరిచయవేదికకు విశేషమైన స్పందన లభించిందని నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. అనంతరం పరిచయ వేదిక ఏర్పాటు కు కృషిచేసిన బ్రాహ్మణ నాయకులను, ఎమ్.ఐ.సి. లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి వైష్ణవి కేటరర్స్ వారు భోజనవతిని ఏర్పాటు చేసారు. ఈ బ్రాహ్మణ, పురోహిత, అర్చక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 8న గన్నవరం లో జరిగే మహాసభను జయప్రదం చేయండి సీపీఐ



**కూనవరం,పెన్ పవర్,జనవరి 4.**భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 8న ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో జరిగే శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ డివిజన్ కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం కూనవరంలోని పార్టీ కార్యాలయంలో గన్నవరం ఎంపిటిసి కంతేటి రాజు అధ్యక్షతన జరిగిన డివిజన్ కౌన్సిల్ సమావేశంలో ముంపు మండలాల డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జా మోహన్ రావు మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దశాబ్దాల తరబడి ఎన్నో భూపొరాటాలు చేసి వందలాది ఎకరాలను పేద గిరిజనులకు పంచిపెట్టిన ఘనత భారత కమ్యూనిస్ట్ పార్టీదని అలాంటి పార్టీ శత జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు తరలిరావాలని జయప్రదం చేయాలని కోరారు.ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య,జాతీయ కార్యవర్గ సభ్యులు కె రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు హాజరవుతారని అన్నారు.అంతేకాకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కట్ ఆఫ్ డేటు 10-10-2022 గా నిర్ణయించడం వల్ల 18 ఏళ్ల నుండిన చాలామంది నిర్వాసితులు నష్టపోతున్నారని,ఏ రోజు ప్యాకేజీ ఇచ్చి తరలిస్తున్నారో ఆరోజు వరకు 18 ఏళ్లు నిండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు,రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ మహిళ సంఘం అధ్యక్షులు దుర్గ,జుత్తుక సూర్యచంద్రరావు,ఎటపాక కార్యదర్శి ఎలిశాల నాగరాజు, విఆర్ పురం కార్యదర్శి కర్నాటి ఏసు,చింతూరు కార్యదర్శి తుర్రం మురళి,సహాయ కార్యదర్శి ఎస్.కె రంజాన్, రమణ,సూరం వెంకటేశ్వర్లు, బుడిపిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ జిల్లా పరిషత్ విద్యర్థుల 50 వసంతాల కలయిక

**18 వేల వ్యయంతో మినీ వాటర్ ప్లాంట్‌ను విద్యార్థుల బహుకరణ**



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 4:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి హై స్కూల్ ప్రాంగణం ఆదివారం భావోద్వేగాలతో నిండిపోయింది. 197576 విద్యాసంవత్సరంలో ఈ పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సరిగ్గా 50 సంవత్సరాల అనంతరం మళ్లీ కలుసుకొని అపురూపమైన ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తమ విద్యా జీవితానికి బాటలు వేసిన ఆనాటి గురువు వీరభద్రరావుతో పాటు ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు సూరిబాబులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అర్ధ శతాబ్దం క్రితం పాఠశాల ప్రాంగణంలో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, అప్పటి అనుభవాలు, విద్యా జీవితం, స్నేహబంధాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు.తమ కలయిక చిరస్మరణీయంగా నిలవాలనే ఉద్దేశంతో, పాఠశాల విద్యార్థుల ఉపయోగార్థం రూ.18 వేల వ్యయంతో మినీ వాటర్ ప్లాంట్‌ను పాఠశాలకు బహూకరించడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభినందించారు.

## విశ్వహిందూ పరిషత్ సమ్మేళనం

**ఆర్ఎస్ఎస్ 100 వసంతాల వేడుక**



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 4:**మండల కేంద్రం అయిన ఆత్రేయపురం గ్రామంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం హిందూ సమ్మేళనం ఆర్ఎస్ఎస్ నూరు వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపకుడు పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు అధ్యక్షత వహించగా, డాక్టర్ ముదునూరి సీతారామరాజు సందీప్ ఉపాధ్యక్షులుగా వ్యవహరించారు. మహిళా వక్తగా పులవర్తి శ్యామలా చెల్లాయమ్మ పాల్గొన్నారు.

ప్రధాన వక్తగా కన్యాకుమారి వివేకానంద కేంద్రం సంపర్క ప్రముఖులు ఆదర్శనీయ సదాశివ పాల్గొని,హిందూ హిందువుగా జీవిస్తే మత మార్పిడికి ఆస్కారం ఉండదు” అంటూ తన ప్రధానోపన్యాసంలో హిందూ జీవన విధాన ప్రాముఖ్యతను వివరించారు.విశిష్ట అతిథిగా కాకినాడ శ్రీపీఠానికి చెందిన పరిపూర్ణానంద సరస్వతి స్వామీజీ వారి శిష్యులు, శ్రీ రామచంద్రశేఖర్ స్వామీజీ హాజరై, శ్రీ రామాయణ రత్న బిరుదాంకితులు సుధాకర అమ్మ, ఆవు హిందూ సమాజంలో కలిగిన విశిష్ట స్థానం గురించి విపులంగా వివరించారు.

ఈ కార్యక్రమాన్ని మహర్షి రామరాజు, గాదిరాజు ప్రసాదరాజు, ఆటపాకల శ్రీనివాస్, పేరూరి నాగేశ్వరరావు, చంపాటి అనిల్ కృష్ణ, ముదునూరు సురేష్ రాజు సమన్వయంతో నిర్వహించగా, ఏర్పాట్లను నిర్వాహక బృందం సమర్థంగా పర్యవేక్షించింది.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హిందూ సంఘం నాయకులు ధర్మాభిమానులు హాజరై విజయవంతం చేశారు.

# అంకితభావంతో సేవలందించ శ్రీ నివసరావుకు ప్రశంసలు



**అమలాపురం, పెన్ పవర్, జనవరి 4:** పీవీ శ్రీనివాసరావు తన పదవి కాలమంతా అత్యంత నిబద్ధత క్రమశిక్షణతో మత్స్య రంగ అభివృద్ధి పట్ల 33 సంవత్సరాలు నిర్విరామంగా అంకితభావంతో సేవలందిస్తూ పలువురి ఉన్నతా ధి కారుల మన్ననలను పొందా రని రెవిన్యూ డివిజనల్ అధి కారిని కొత్త మాధవి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బోడసకుర్రు బి ఆర్ కె ఫంక్షన్ హాల్ నందు డిసెంబర్ 31న పదవి విరమణ చేసిన శ్రీ పీవీ శ్రీనివాసరావు పదవీ విరమణ వీడ్కోలు సత్కార సభ జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపల ఉత్పత్తి పెంపుదల, మత్స్యకారుల సంక్షేమ కార్యక్రమాల అమలు, మరియు రంగ అభివృద్ధికి మార్గదర్శక చర్యలు చేపట్టి ఆయన శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారన్నారు.పదవి విరమణ వీడ్కోలు సభకు హాజరైన వివిధ శాఖాధికారులు, మత్స్యశాఖ సిబ్బంది, గౌరవ నీయులైన ప్రజా ప్రతినిధులు, మరియు ఇక్కడకు విచ్చేసిన అందరికీ ఆమె హృద య పూర్వక ధన్యవాదాలు తెలిపారు ఒక విశిష్ట సంద ర్భాన్ని పురస్కరించుకుని ఒక చోటకు వచ్చామన్నారు జిల్లా మత్స్యశాఖ అధి కారిగా శ్రీనివా సరావు సుదీర్ఘ సేవాకాలాన్ని పూర్తి చేసి, పదవీ విరమణ పొందారని ఈ సందర్భంగా ఆయనకు మనందరి తరఫున హృదయపూర్వక అభినం దనలు తెలియజే స్తున్నాన న్నారు. ఆయన సమర్థ నాయ కత్వంలో మత్స్యకార సంఘాల బలోపేతం, పలు అభివృద్ధి పథకాల సమర్థ అమలు, మరియు ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియో గించి శాఖ పురోగాభివృద్ధికి అభివృద్ధికి అంకితభావంతో సేవలం దించారన్నారు. పలువురు వక్తలు ప్రసంగిస్తూ ఆయన కృషి వల్ల మత్స్య శాఖ జిల్లా అభి వృద్ధిలో ఒక ప్రధాన భాగ స్వామిగా ఎదిగిందన్నారు. పదవి విరమ ణ అనంతరం ఆరోగ్యం మంచిగా ఉండాలని, భవిష్యత్తు జీవితంలో ఆనందం, సౌఖ్యం, సంతృ ప్తితో నిండాలని ఆకాంక్షిం చారు. జిల్లా మత్స్య శాఖ అధికారిగా దీర్ఘకాలం సేవలందించిన పి.వి. శ్రీనివాస రావు పదవీ విరమణ సందర్భం లో ఆయనను ఘనంగా సన్మా నించుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. శ్రీనివా సరావు తమ సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్య తాయుత మైన పాలనకు ప్రతీకగా నిలిచాయన్నారు. మత్స్య కారుల సంక్షేమం, శాఖాభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థ వంతమైన అమలు కోసం వారు చూపినఅంకితభావం ప్రశంసనీయమన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యల ను అవగాహన చేసుకొని, మానవీయ దృక్పథంతో పరిష్కారాలు చూపిన అధికారిగా వారు అందరి మన్ననలను పొందారన్నా రు.ఒక అధికారిగా మాత్రమే కాకుండా, సహోద్యోగులకు మార్గదర్శకుడిగా, సిబ్బంది కి ప్రేరణగా, మత్స్యకారుల కు నమ్మకంగా నిలిచిన వ్యక్తి శ్రీనివాసరావు , అని వారు సేవలు జిల్లాలో మత్స్యశాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతా యన్నారు.పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదనీ, అది కొత్త అధ్యాయానికి ఆరంభమన్నారు రాబోయే రోజుల్లో కూడా వారు తమ అనుభవం, విజ్ఞానంతో సమాజానికి మార్గనిర్దేశం చేస్తారని ఆశిస్తున్నానమన్నారు. ఆరోగ్యం, ఆనందం, కుటుంబ సమేతంగా శాంతియుతమైన జీవితం వారికి కలగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నా ను.ప్రభుత్వ యంత్రాంగాని కి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపో తాయన్నారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి, ప్రేమాభిమానాలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్ర మంలో సన్మాన గ్రహీత శ్రీనివాసరావు ప్రసంగిస్తూ సర్వీసులో సహక రించిన ప్రతి ఒక్కరికి పేరుపే రునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో అడిషనల్ డైరెక్టర్లు విజయవాడ, చంద్రశేఖర్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపల్ ఎస్ ఐ ఎఫ్ టి డాక్టర్ అంజలి, ఆర్డీవో, రిటైర్డ్ ప్రిన్సిపల్ పి కోటేశ్వరావు, కృష్ణారావు, కాకినాడ, నాగరాజు మచి లీపట్నం, పీ వీ సత్యనారాయణ రిటైర్డ్ డిడి, లాల్ మహమ్మద్, జెడి హెడ్ ఆఫీస్ విజయ వాడ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

- జిల్లా కు గుర్తింపు తీసుకు రావాలి
- రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు



**అమలాపురం, పెన్ పవర్, జనవరి 4:** ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్య క్రమా లు క్షేత్రస్థాయిలో సమర్థవంతం గా అమలు పరుస్తూ కోనసీమ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యా తులు తీసుకు రావాలని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు.
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రెవెన్యూ డివిజన్, అమలాపురం మండల పరిధిలోని వన్నె చింతలపూడి గ్రామంలో క్షత్రియ సేవాసమితి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆదివారం అమలాపురం విచ్చేసి న దర్భంగా, అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కె మాధవి ఆయనకు ఘన స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఉప సభాపతి కి ఆమె పుష్ప గుచ్ఛం అంద జేసి, మర్యాద పూర్వకంగా అభి నందనలు తెలియ జేశారు. కోనసీమ జిల్లా అధికారులు, వివిధ విభాగాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపసభాపతి కి సాంప్రదాయ పద్ధతిలో పూల మాలలతో స్వాగతం తెలిపి, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమా లపై అధి కారులు వివరణ ఇచ్చారు. జిల్లా అభి వృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభు త్వం తీసుకుంటున్న చర్యలపై సంక్షిప్తంగా చర్చించి ఉపసభా పతి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్య క్రమా లు క్షేత్రస్థాయిలో సమర్థవంతం గా అమలు పరుస్తూ కోనసీమ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యా తులు తీసుకు రావాలని ఉప సభాపతి అధికారులకు సూచిం చారు ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల వర్తింపు ద్వారా మెరుగైన సేవలు అందించేం దుకు అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బం ది పాల్గొన్నారు.

# మహనీయుడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి తాను ఎప్పటికీ వ్యతిరేకం కాదు

- కాళ్లకింద వేసి తొక్కామని కూటమి ప్రభుత్వం వారు చెబుతున్నారు
- వైయస్సార్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గరెడ్డి




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 4:**రావులపాలెం గ్రామంలో చోటుచేసుకున్న విగ్రహ ఏర్పాటు వివాదంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరోసారి స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ,
మహనీయుడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి తాను ఎప్పటికీ వ్యతిరేకం కాదని, అయితే విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచుకున్న స్థలం రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే ప్రమాదకర ప్రాంతం కావడంతోనే అభ్యంతరం వ్యక్తం చేశానని స్పష్టం చేశారు. ముందుగా కాపు శ్రీకృష్ణదేవరాయల కళ్యాణ మండపం వద్ద విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించి, అక్కడి నుంచి ప్రమాదాలు జరిగే ఎంకేఆర్ జంక్షన్ ప్రాంతానికి ఎందుకు మార్చారో వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు. ఆ ప్రాంతంలో గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవించిందని, భవిష్యత్తులో కూడా ప్రమాదాలు జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ఆయన ప్రశ్నించారు.
మహనీయుడు శ్రీకృష్ణదేవరాయల వారి చిత్రపటాన్ని అవమానించామని, కాళ్లకింద వేసి తొక్కామని కూటమి ప్రభుత్వం వారు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని చిర్ల జగ్గిరెడ్డి ఖండించారు. ఆ ఆరోపణల్లో నిజం లేదని, ఒకవేళ తాను మహనీయుడి చిత్రపటాన్ని అవమానించినట్టు నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు.
అంతటి మహనీయుని విగ్రహాన్ని అర్ధరాత్రి పూట ప్రతిష్టించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించిన ఆయన, ప్రజలతో చర్చించి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తని, రోడ్డు ప్రమాదాలు జరగని అనుకూలమైన స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తమ పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.
తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో కూడా వివిధ వర్గాల నుంచి సర్ ఆర్థర్ కాటన్, అల్లూరి సీతారామరాజు, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, హనుమాన్ విగ్రహాలు ఏర్పాటు చేయాలనే అభ్యర్థనలు వచ్చినప్పుడు, ఆ ప్రాంతాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న కారణంగా అప్పట్లో తిరస్కరించామని గుర్తుచేశారు. అదే విధంగా ఇప్పుడు కూడా ప్రజల భద్రతే ముఖ్యమన్న ఉద్దేశంతోనే తాను అదే అభిప్రాయంపై ఉన్నానని చెప్పారు.ఎంకేఆర్ జంక్షన్ పరిసర ప్రాంతంలో నాలుగు కళ్యాణ మండపాలు, పాఠశాలలు, ఆసుపత్రులు ఉండటంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, అలాంటి చోట విగ్రహం ఏర్పాటు చేయడం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పులు, పంచాయతీ తీర్మానాలు ఉన్నప్పటికీ అక్రమంగా అర్ధరాత్రి పూట విగ్రహాన్ని ప్రతిష్టించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.తాము ప్రతిపక్షంలో ఉండి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే తమపై బురదజల్లే ప్రయత్నం జరుగుతోందని చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు. మరోసారి స్పష్టంగా చెబుతూ,
శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహంపై తనకు ఎలాంటి వ్యతిరేకత లేదని, ప్రజలకు ఇబ్బందులు కలగని, ట్రాఫిక్ సమస్యలు లేని ప్రాంతంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తన వంతు సహాయ సహకారాలు అందించడం తనకు అదృష్టంగా భావిస్తానని తెలిపారు.

# ప్రపంచ తెలుగు మహా సభలలో యువకవి సత్కారం



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి:4:**ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు జనవరి 3,4,5 తేదీలలో
'ఆంధ్రమేవ జయతే' అనే నినాదంతో ముమ్మారు గిన్నిస్ ప్రపంచ రికార్డుల గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షులుగా గుంటూరులో ఘనంగా నిర్వహించబడున్నాయి. ఈ ప్రపంచ తెలుగు మహా సభలలో అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం లక్ష్మీవాడ గ్రామానికి చెందిన లిప్రముఖ యువ కవి మధు ఎలిపే ను ఆహ్వానించారు.తెలుగు పద్యం ఆదరణ కోల్పోతున్న నేటి తరుణంలో అనేక పద్యాలు రాస్తూ, తెలుగు భాషకై కృషి చేస్తున్న ఎలిపే మధును ఈ సందర్భంగా నిర్వాహకులు డా యస్.యస్.కల్లూరి, కొత్తగూడెం రాజేష్,మధును ఘనంగా సత్కరించారు.

# వివో ఏ ఎన్నిక సరికాదు



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి:4:**వివోఏ ఎంపికలో అన్యాయం చేశారు.బొంతువారి పేట డ్వాక్రా సంఘసభ్యులు.సుమారు 30 సంవత్సరాలుగా డ్వాక్రా సంఘ వివోఏ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ,డ్వాక్రాసంఘాల బలోపేతానికి పల్లంకురు ప్రాంతంలో ఎనలేని కృషి చేసిన డెక్కల మంగాదేవి అనుకోని హఠాత్పరిణామం వల్ల ఇటీవల సంవత్సర క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. అప్పటినుండి ఆప్రాంత పరిధిలో గల డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలు పక్కసంఘాల వివోఏలు చూడడం జరుగుతుంది. వివోఏ మృతితో శోకసంద్రంలో ఉన్న కుటుంబసభ్యులు,ఆరు నెలల తర్వాత డెక్కల మంగాదేవి స్థానంలో ఖాళీగా వున్నా పోస్టును భర్తీచేస్తే కుటుంబ సభ్యులకుమాత్రమే ఇవ్వాలని 30 సంఘాల ప్రతినిధులు మండలం మహిళా సమైక్యకు,ఉన్నతఅధికారులకు, నాయకులకు,గ్రామసర్పంచ్లకు తెలియచేసినప్పటికి పట్టించుకోలేదు సరికదా, మృతురాలు అనేక తప్పిదాలు చేసిందనడం దారుణం అని ఆదివారం డేక్కల మంగాదేవి కుటుంబసభ్యులు మరియు డ్వాక్రా సంఘసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.పల్లంకుర్రు వివోఏ ఎంపికలో అర్హత ప్రమాణాలు పాటించకుండా,మెజారిటీ గ్రూపు సభ్యుల వినతులు స్వీకరించకుండా,గ్రామ పెద్దలకు తెలియజేయకుండా,రాజకీయ దురుద్దేశంతో సిసి రఘురాం, ఏపిఎం శ్రీనివాసరాజు అర్హతలేని వివోఏ ను డెక్కల మంగాదేవి స్థానంలో ఎంపిక చేశారని కోడలు వాపోయారు.మానవతా దృక్పథంతో మండలమహిళా సమైక్య యానిమేటర్లు,సీసీలు,ఎపియం మరియు ఉన్నతాధికారులు ఆలోచనచేసి ఎన్నాళ్ళు డ్వాక్రా సంఘాన్ని నమ్ముకుని, కుటుంబాన్ని పోషించుకున్న దేక్కల మంగాదేవి కుటుంబానికి అండగా ఉండలాని పల్లంకుర్రు పరిధిలో గల, బొంతువారిపేట వివిధ సంఘాల గ్రూప్ సభ్యులు,కుటుంబ సభ్యులు ఆదివారం మీడియాకు తెలియచేసారు.

# మాజీ మంత్రివర్యులు డా. మెట్ల సత్యనారాయణరావు ప్రజా నాయకులు



ఆశయ సాధనకు కృషి చేస్తాను ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం, పెన్ పవర్, జనవరి 04:**మెట్ల ప్రజానాయకులని ఆయన
ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆయన అందరికి ఆదర్శనీయులు అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మాజీ మంత్రివర్యులు స్వర్గీయ డా. మెట్ల సత్యనారాయణరావు
84వ జయంతి ని ఆదివారం నిర్వహించారు. నల్లవంతెన వద్ద ఉన్న డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం కిమ్స్ ఎదురుగా గల డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు ఘాట్ నందు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ డా.మెట్ల ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలియజేసారు, ఆయన అందరికి ఆదర్శనీయులు అని కొనియాడారు
ఈ కార్యక్రమం లో ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిరాజు, మెట్ల రమణ బాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మెట్ల అభిమానులు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి




జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

**అమలాపురం జనవరి 4:** మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకుని సమస్యలను సమగ్రంగా పరిష్కరించు కోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి ఆదివారం ఒక ప్రకటనలో అర్జీదా రులకు పిలుపు నిచ్చారు ఈనెల 5 వతేదీ సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని ఉదయం 10:00 నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు జిల్లాస్థాయిలో సమస్యలు ఉన్నవారు ఈ యొక్క జిల్లాస్థాయి ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగిం చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపో యినా, లేదా తమ ఫిర్యా దులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడా నికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీ దారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ డానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ చ్చున్నారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. రెవెన్యూ క్లినిక్ పేరిట నాలుగు కౌంట ర్లు సమస్యలు పరిష్కారం కొరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్య క్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొం టారని కావున స్వయంగా వారి దృష్టికి సమస్యలను తీసుకుని వెళ్లే అవకాశం ఉందన్నారు జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఆమె ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# నగర వాతావరణ కాలుష్య పరిస్థితి ఆందోళన కరం

- కాలుష్య నియంత్రణకు కూటమి ప్రభుత్వ చర్యలు శూన్యం
- బి మాజీ ఎంపీ మార్గాని భరత్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి, 4 :**నగర వాతావరణ కాలుష్య పరిస్థితి
ఆందోళన కరం గా మారిందని, కాలుష్య నియంత్రణ పై కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టక పావడంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆందోళన వ్యక్తం చేశారు.
సహజంగా వాతావరణ కాలుష్యం గురించి మాట్లాడుకున్నప్పుడు భారతదేశంలో ఢిల్లీ మహానగరం పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు వాటి నుంచి వచ్చే కాలుష్యం వలన అక్కడి గాలి నాణ్యత సూచిక సుమారు 230 నుండి 250 వరకు ఉంటుందన్నారు. అక్కడ పండించిన వరి ,గోధుమ పంటలు పూర్తయిన తర్వాత కాల్చడం వలన వచ్చే పొగ వలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. రాజమండ్రి నగరం లో ఉదయం 11 గంటలకు గాలి నాణ్యత సూచిక ప్రకారం 234 సూచిస్తుందన్నారు.
గాలి నాణ్యత సూచిక ప్రకారం 150 నుండి 200 వరకు ఉంటే అనారోగ్యకరంగా ఉన్నదని, 250 పైన ఉంటే ప్రమాదకరంగా ఉన్నదని తెలియపరుస్తుందన్నారు. సిటీ కాలుష్య తీవ్రత అనారోగ్యకరం నుండి ప్రమాదకరం మధ్యలో ఉన్నదన్నారు.
గతంలో నగరంలో కాలుష్య తీవ్రత 50 మధ్యలో ఉన్న పరిస్థితులు ఉండేవి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నవంబర్ 24 వ తారీకు 2021 వ సంవత్సరం కాలుష్య రహిత ఉత్తమ పది నగరాల వెలువరించిన జాబితాలో సిటీ గాలి నాణ్యత సూచిక 29 తో ఆరవ స్థానంలో నిలిచిందన్నారు. పరిస్థితి తీవ్రతరం అవుతుందనీ , కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు శూన్యమన్నారు. గతం లో జగన్ ప్రభుత్వంలో యువత హరిత పేరిట వేల మొక్కలను నగరం అంతా విద్యార్థుల సహాయ సహకారాలతో నాటించామన్నారు కొన్నిచోట్ల వృక్షాలుగా కూడా మారాయినీ కొన్నిచోట్ల పబ్లిసిటీ పిచ్చితో మొక్కలను పెకిలించడం వంటి చర్యలు లోకేష్ పర్యటన లో ఈ కూటమీ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కాలుష్యం తీవ్రత ప్రమాదకరంగా ఉంటే గోదావరి పుష్కరాలు రానున్నాయినీ ,కోట్ల మంది ప్రజలు రావడం జరుగుతుందనీ పరిస్థితి ఘోరంగా మారనుందనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున, ప్రజల తరపున విజ్ఞప్తి చేసారు.



## 3వ ప్రపంచ తెలుగు మహా సభలు గోడ పత్రికను ఆవిష్కరించిన - ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు...



**అమలాపురం, పెన్ పవర్, జనవరి 04:**కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణం రాజు చేతుల మీదగా 3 వ ప్రపంచ తెలుగు మహా సభల గోడ పత్రికను ఆవిష్కరించారు. కిమ్స్ వైద్యకళాశాల, కిమ్స్ హాస్పిటల్స్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2026, 01 మార్చ్ 2026 తేదీలలో అమలాపురం లోని కిమ్స్ వైద్య కళాశాల వేదికగా నిర్వహిస్తున్నట్లు చైతన్య, కిమ్స్ విద్యా సంస్థల స్థాపకులు అధినేత కె.వి.వి సత్యనారాయణ రాజు (శ్రీ చైతన్య రాజు ) కిమ్స్ ఎం.డి. రవి కిరణ్ వర్మ తెలిపారు.

ఈ సమావేశంలో అనేక మంది ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, తెలుగు పండితులు, పాత్రికేయులు, తెలుగు భాషాభిమానుల సమక్షంలో అమలాపురం ఎం.ఎల్.ఏ. అయితాబత్తుల ఆనంద రావు , ముమ్మిడివరం ఎం.ఎల్.ఏ. దాట్ల బుచ్చిబాబు మెట్ల రమణ బాబు , అల్లాడ సోంబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి , గుత్తుల సాయి, యాళ్ల దొరబాబు , కల్వకొలను తాతాజీ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో మాట్లాడుతూ గత రెండు ప్రపంచ తెలుగు మహా సభలను రాజమహేంద్రవరం లో ఘనంగా నిర్వహించామని, వాటికి తెలుగు ప్రజల నుండి వచ్చిన విశేష స్పందన, ఆదరణలతో చాలా సంతోషం కలిగిందని, ఈ 3 వ ప్రపంచ తెలుగు మహా సభలను కూడా మరింత ఘనంగా అమలాపురం కిమ్స్ ప్రాంగణంలో, అనేక మంది పండితుల, ప్రజా ప్రతినిధుల, పుర ప్రముఖుల, భాషాభిమానుల సహాయ సహకారాలతో నిర్వహిస్తామని చైతన్య రాజు తెలిపారు.

## జాతీయస్థాయి టైక్వాండో స్కూల్ గేమ్స్ కు అంబాజీపేట విద్యార్థిని




**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 04:**పంజాబ్ లో లుడియాన లో జరుగు 69 వ జాతీయస్థాయి టైక్వాండో స్కూల్ గేమ్స్ ఈనెల 6 వ తారీకు నుండి 11 వ తారీకు వరకు జరిగే పోటీలలో అంబాజీపేట జడ్పీ హెచ్ ఎస్ స్కూల్ విద్యార్థిని యు.14 విభాగంలో 6. తరగతి చదువుతున్న కె. .కావ్య సుందరి హరిప్రియ యు 20కేజీల విభాగంలో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటుదని కోచ్ పి. భార్గ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు . వ్యాయామ ఉపాధ్యాయులు
విద్యా కమిటీ సభ్యులు క్రీడాకారులు అందరూ పోటీలలో ప్రథమ స్థానం సాధించాలని ఆశీస్సులు అందచేసారు.

## పల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన వై.ఎస్. అర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి ,04:**మండలం మాచవరం గ్రామం మాదే పల్లయ్య అకాల మారణానికి సింతుస్తూ వారి కుటుంబ సభ్యులను వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ పి.గన్నవరం నియోజకవర్గం కొ.ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆదివారం పరామర్శించారు. ఆయనతోపాటు
వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్, ఎం.పి.పి దొమ్మేటి వెంకటేశ్వరావు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, గ్రామశాఖ అధ్యక్షులు మట్టపర్తి బాలాజీ, మండల బి.సి సెల్ అధ్యక్షులు మట్టపర్తి హరి, ఎం.పి.టి.సి మైలె నాగలక్ష్మి, వార్డ్ మెంబర్ గోసంగి సత్యనారాయణాయ,కోట సత్తిబాబు ,సింత రాజేంద్రప్రసాద్, వాసంశెట్టి వెంకన్న తదితరులు వున్నారు

## గౌరీ శంకరుల ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి.

* ముదునూరి మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 4:**గౌరీ శంకరుల ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.
ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఈ నెల14నుండి18 వరకు నిర్వహించనున్న శ్రీ గౌరీ శంకరుల 89వ వార్షికోత్సవ మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు ముందుగా పందిరి రాట వేసే కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మురళీకృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ఆ గౌరీ శంకరుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతున్ని కోరి ప్రార్థిస్తున్నానన్నారు.ఈకార్యక్రమంలో ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు,పత్తిపాడు మండలం ఉపాధ్యక్షులు కిల్లాడి బాబ్జి ,పోకనాటి శేషయ్య , కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,బలిజి వీర్రాజు, కోనేటి రాజుబాబు,లోవరాజు పలువురు ముఖ్య నాయకులు, పాల్గొన్నారు

## ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




**కాకినాడ,పెన్ పవర్ జనవరి 4:**స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు.సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలో పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా విద్యార్థులు బృందాలుగా విడిపోయి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినం దించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వర రావు,డి.అశ్విని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి జనసేన లోకి చేరికలు



**పెన్ పవర్ ఉంగుటూరు జనవరి 4:**ఉంగుటూరు మండలం తిమ్మాయిపాలెం పంచాయతీ, కొత్తగూడెం గ్రామానికి చెందిన వైసీపీ నేత కోర్లెపర వీర వెంకట రమణ మూర్తి కొంతమంది వైసీపీ నేతలు యర్రమిల్లిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నేతలు నెక్కంటి శ్రీనివాసు, మణికల రామకృష్ణ ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.
ఆదివారం సాయంత్రం ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో వద్ద పార్టీలో చేరిన నేతలందరికి ఎమ్మెల్యే జనసేన పార్టీ కండువా కప్పి, సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని విశ్వసించి రోజురోజుకు పార్టీలో చేరికలు పెరుగుతున్నాయని, దీనివల్ల జనసేన పార్టీ మరింత బలపడుతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో భాగస్వాములుగా మారి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే జనసేన పార్టీలో చేరడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల మండల, గ్రామ స్థాయి జనసేన పార్టీ నాయకులు, అధ్యక్షులు, క్రియాశీలక కార్యకర్తలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, త్రాగునీటి సదుపాయాలు కూటమి ధేయం.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 04.**తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బోలిశెట్టి శ్రీనివాస్ ని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ నిధులతో ప్రస్తుతం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, త్రాగునీటి సదుపాయాలు వంటి కీలక పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
అలాగే రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధిని మరింత బలోపేతం చేసే విధంగా జిల్లా పరిషత్ ద్వారా చేపట్టవలసిన కొత్త పనులు, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టాల్సిన ప్రాధాన్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను సమన్వయంతో అమలు చేస్తూ, జిల్లా పరిషత్ నిధులు సద్వినియోగం అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.

# సంఘం నాయుడు మరణం తీరని లోటు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 04.**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరిమళ మాజీ సర్పంచ్ కీశేవ మజ్జి సంఘం నాయుడు గారి అకాల మరణం కుటుంబానికి తీరనిలోటని మన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బిజెపి ఇంచార్జ్ తాతాజీ అన్నారు. ఎప్పుడు పార్టీ కి ముందుండి కార్యకర్తలు తో పాటు కలిసి పని చేసేవారు అని అన్నారు , పెంటపాడు మండలం జనసేన అధ్యక్షులు పుల్లా బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, మండల పరిషత్ ఎంపీపీ వెంకటలక్ష్మి, రాంప్రసాద్ చౌదరి, పెంటపాడు మండలం మహిళా అధ్యక్షురాలు సోమలమ్మ మరియు కూటమి నాయకులు తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆత్మకు సద్గతి కలగాలని అన్నారు.

# మా సచివాలయానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించండి మహాప్రభో...



**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి04:** అడ్డతీగల మండలం డి. భీమవరం గ్రామ సచివాలయంలో గత కొద్ది రోజులుగా, ఇంటర్నెట్ సేవలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సచివాలయం పరిధిలో డి. భీమవరం, సోమన్నపాలెం గ్రామపంచాయతీలతో పాటు కలుమామిడి గ్రామ ప్రజలు కూడా సేవలు పొందాల్సి ఉంది. కలుమామిడి నుంచి సుమారు 10 కిలోమీటర్లు దూరం ప్రయాణించి రావలసి ఉండగా , రోడ్డు సదుపాయం సరిగా లేకపోయినా సచివాలయానికి చేరుకుంటే ఇంటర్నెట్ లేదని తెలిసి నిరాశతో తిరిగి వెళ్లాల్సి వస్తోంది.
ఇంటర్నెట్ లేమితో సచివాలయ సిబ్బంది తమ వ్యక్తిగత మొబైల్ హాట్‌స్పాట్‌లతో అరకురాలుగా సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో ప్రజల ఇక్కట్లు పెరిగాయని, సమస్య తెలిసినా అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే, ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి: జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 04:**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జనవరి 05న యథావిధిగా జరుగుతుందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి వివరాలు, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకునేందుకు 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం జనవరి 05, సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో నిర్వహించబడుతుందన్నారు. పీజీఆర్ఎస్‌కు హాజరు కాలేని అర్జీదారులు తమ అర్జీలను వీవవనిశీయిఎ.ఖజూ.స్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని సూచించారు.జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. ప్రజలు పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ కోరారు.

## కాకినాడలో ఘనంగా ప్రపంచ బ్రెయిలీ డే వేడుకలు



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 04:**217వ లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని విభిన్న ప్రతిభా వంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ బ్రెయిలీ డే వేడుకలు కాకినాడ జేఎన్టీయూ అల్యూమ్ని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ ఎ.వై. శ్రీనివాసు, అంధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం అంధ విభిన్న ప్రతిభావంతులతో కలిసి లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేకు కట్ చేశారు. కాకినాడలో విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రెయిలీ ప్రెస్ ద్వారా ముద్రించిన 2026 బ్రెయిలీ లిపి క్యాలెండర్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ, చూపులేని వారికి భవిష్యత్తుపై ఆశను కల్పించిన మహానుభావుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు.కేవలం స్పర్శ ద్వారా అక్షరాలను గుర్తించే విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, అంధులకు జ్ఞాన ద్వారాలను తెరిచిన ఘనత లూయిస్ బ్రెయిలీకే దక్కుతుందన్నారు. బ్రెయిలీ లిపి ద్వారా నేడు ఎందరో అంధులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు.
ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ,లూయిస్ బ్రెయిలీ అందించిన సేవలను గుర్తించి ఐక్యరాజ్యసమితి 2018 నుంచి ఆయన జన్మదినాన్ని ప్రపంచ బ్రెయిలీ డేగా నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. బ్రెయిలీ లిపి ద్వారా అంధులు స్వతంత్రంగా చదవడం,రాయడం, నేర్చుకోవడం, ఉపాధి పొందడం సాధ్యమవుతుందని,ఇది వారి మానవ హక్కుల సాధనకు దోహదపడుతుందని ఆయన తెలిపారు.ప్రపంచ బ్రెయిలీ డే సందర్భంగా ఈ నెల 2న అంధ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలైన విద్యార్థులకు ఎమ్మెల్సీల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెమొంటోలు ప్రదానం చేశారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంధ ఉద్యోగులు, అంధ సంక్షేమ సంఘాల ప్రతినిధులను దుశ్శాలువలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.

# ఊరు మారిన ఉద్యోగం మారినా కులం మారదు




**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.4:**నివాసం పేరుతో సర్టిఫికెట్ల నిరాకరణ చట్టవిరుద్ధం.ఈ విషయం రెవిన్యూ అధికారులకు తెలియక పోవటం విచిత్రం వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం గ్రామానికి చెందిన ముత్యాల చందర్రావు సన్నాఫ్ రమణయ్య వారి కుమార్తె ముత్యాల కీర్తి ప్రియాంక వారి స్వగ్రామమైన వడ్డి గూడెం గ్రామ సచివాలయంలో కులధ్రువీకరణ పత్రం ఆదా యంసర్టిఫికెట్ అప్లై చేయడం జరిగింది. మొదటిసారి వి. ఆర్. ఓ.తిరస్కరించారు.తర్వాత రెవిన్యూ ఇస్పెక్టర్ రిజక్ట్ చేశారు.మీరు ఆన్లైన్ డేటాలో మైగ్రేషన్ సర్టిఫికెట్ చూపిస్తుంది.అందుకే రిజెక్ట్ చేసామని చెప్పారు.తర్వాత యం.ఆర్. ఓ.మీరు వి.ఆర్.పురం గ్రామంలో కొన్ని సంవత్సరాల నుంచి ఉండటం లేదు.అందుకే మీకు క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ ఇవ్వను అని అన్నారని,బాధితులు మీడియా ముందుకు వచ్చి తెలిపారు.గ్రీవెన్స్ లో పి.ఓ.కు ఫిర్యాదు చేశారు.సర్టిఫికెట్స్ ఇమ్మన్నా ఇవ్వడం లేదని భాదితుడు ముత్యాల చంద్రరావు మీడియా ముందు వాపోయారు.రేపు పోలవరం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో పిర్యాదు చేస్తున్నని ఆయన మీడియా కు తెలిపారు. ఇక్కడ గమనించ వలసింది ఏమిటంటే బాధితులకు ఇక్కడ పోలవరం పరిహారం కూడ ఇచ్చారు.స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్,మండల ప్రజా పరిషత్ ఉపాధక్షులు కూడా ముత్యాల చంద్రరావు స్థానికులు అనిధ్రువీకరణ చేశారు.చట్టప్రకారం కులం అనేది వ్యక్తి పుట్టుకతో, తల్లిదండ్రుల కులం ఆధారంగా మాత్రమే నిర్ణయించబడుతుందే తప్ప, నివాసం మారడం లేదా ఉద్యోగం చేయడం వలన మారదని భారత రాజ్యాంగం, సుప్రీం కోర్టు తీర్పులు,ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ చట్టాలు స్పష్టంగా తేల్చి చెప్పాయి.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16, 341, 342 ప్రకారం కుల గుర్తింపు జనన ఆధారి తమైనదని న్యాయస్థానాలు పదే పదే పేర్కొన్నాయి.సు ప్రీం కోర్టు,కుమారి మధురి పాటిల్ కేసు (1994)లో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ఈ అంశానికి న్యాయబద్ధతను మరిం త బలపరిచింది.ఏపీ ఎస్సీ/ఎస్టీ/బీసీ కమ్యూనిటీ సర్టిఫి కెట్ల నియంత్రణ చట్టం1993లోని సెక్షన్ 3,5,7లప్రకారం కుల సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ తల్లిదండ్రుల కులం,వంశా వళి ఆధారాలపైనే ఉండాలని స్పష్టం చేసింది. అలాగే 19 97 రూల్స్ ప్రకారం ప్రస్తుత నివాసాన్ని కులానికి ప్రమాణం గా తీసుకోవడం చట్టవిరుద్ధమని తేటతెల్లం చేసింది.నివా స మార్పును కారణంగా చూపి కుల సర్టిఫికెట్లను తిర స్కరించడం లేదా ఆలస్యం చేయడం చట్ట ఉల్లంఘనకే సమానం అని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. బాధితులకు హైకోర్టు, లోకాయుక్తను ఆశ్రయించే పూర్తి హ క్కు ఉందని వారు సూచిస్తున్నారు.చట్టం తేల్చింది ఒక్కటే కులం జననంతో వస్తుంది.నివాసంతో కాదు చట్టం ఉల్లం ఘిస్తే అధికారులకు కఠిన శిక్షలు నివాసం పేరుతో కుల సర్టి ఫికెట్ అడ్డుకుంటే జైలు తప్పదు కులం జనన ఆధారిత మైనదని చట్టం స్పష్టంగా చెబుతున్నప్పటికీ, నివాసం లేదా ఉద్యోగాన్ని కారణంగా చూపి కుల సర్టిఫికెట్లను నిరాక రించినా,ఆలస్యం చేసినా,సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవు.ఏపీ ఎస్. సి /ఎస్. టి./బీసీ కమ్యూనిటీ సర్టిఫికెట్ల చట్టం1993 ప్రకారం చట్టానికి విరుద్ధంగా వ్య వహరించిన అధికారులకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అధికారం ఉంది.అలాగే,భారతీయ శిక్షా స్మృతి (బిఎన్ఎస్/ఐపీసీ) లోని సెక్షన్ 166, 167ల ప్రకారం ప్రజాసేవకుడు చట్టాన్ని ఉద్దేశపూర్వకంగా ఉల్లం ఘిస్తే క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉంది.ఇక ఏపీ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ ప్రకారం సస్పెన్షన్, ఇంక్రిమెంట్ల నిలిపివేత డిమోషన్,ఉద్యోగం నుంచి తొల గింపు వరకు చర్యలు తీసుకోవచ్చని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.న్యాయస్థానాల ఆదేశాలు లేదా సుప్రీం కోర్టు మార్గదర్శకాలు పట్టించుకోకపోతే, కన్టెంప్ట్ ఆఫ్ కోర్ట్ చట్టం1971 ప్రకారం వ్యక్తిగతంగా శిక్ష ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.చట్టం ఉల్లంఘించిన అధికారి రక్షణలో ఉండదు.జైలు నుంచి ఉద్యోగం పోయే వరకు శిక్షలు తప్పవు,మండలజనసేన అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,కు తమ సమస్యలను తెలియజేస్తున్న బాదితుడు ముత్యాల చంద్రరావు,

## రాష్ట్రాభివృద్ధిలో విమానాశ్రయం మచ్చు తునక-జగదీశ్వరి



**గోపాలపురం/పోలవరం,పెన్ పవర్ జనవరి 4** :కూటమి పాలనలో రాష్ట్రం దినదిన అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర క్రీడా సాధికారిత సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయంలో ఆదివారం తొలి విమానం దిగిందన్నారు.అయితే ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్రా ప్రాంతానికి రానున్న రోజుల్లో మణిహారంలా నిలవబోతుందన్నారు.ప్రస్తుతం మనుషులు రాకపోకలు జరిగిన జూన్ నెల నుండి వాణిజ్య విమాన సర్వీసులు జరగనున్నాయని జగదీశ్వరి తెలిపారు.ఈ విమానాశ్రయం అందుబాటులోకి రావడం వలన ఆ ప్రాంత ప్రజల సుదూర ప్రాంతాల ప్రయాణం సుఖమయం కానున్నాదన్నారు.అలాగే విమానాశ్రయం వలన చుట్టూ పక్కల ప్రాంతం దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం కావడం వలన విమానాశ్రయం పనులు సకాలంలో పూర్తి అయ్యాయని అన్నారు.ఈ విమానాశ్రయ నిర్మాణానికి అంకురార్పణ చేసింది నిర్మాణం పూర్తి అయిన తరువాత ప్రారంభించింది స్వర్ణాంధ్రప్రదేశ్ ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కావడం ఆనందదాయకం అని జగదీశ్వరి అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## కమిషన్లు పెంచరు బకాయిలు చెల్లించరు

- ఏ ప్రభుత్వంలోనైనా చౌక డిపో డీలర్ల పైనే చిన్న చూపు
- కుటుంబాలను పోషించుకోలేక ఆర్థికంగా సతమాతమవుతున్న డీలర్లు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 4**
రాష్ట్రంలో అధికారంలోకి ఏ పార్టీ వచ్చిన, పరిపాలన చేసినప్పటికీ పేదలకు కీలకమైన సేవలందిస్తున్న ఉచిత బియ్యం పంపిణీ సేవలందిస్తున్న చౌక డిపో డీలర్లు నేడు అన్నింటి పెరిగిన ఖర్చుల క్రమంలో కుటుంబాలను పోషించుకోలేక ఆర్థికంగా సతమతమవుతున్నారని తెలుస్తోంది. దశాబ్దం ఉన్నటువంటి నేటికీ రెండు ప్రభుత్వాలు మారినప్పటికీ కమిషన్ మాత్రం పెంచకపోవడం పట్ల ఖర్చులను భరించలేని భరించలేని స్థితిలో వారు అప్పులు చేసి నెలవారి ఉచిత బియ్యం పంపిణీ ని నెట్టుకొస్తున్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 59 ఉండగా, అర్బన్ మండలంలో 138 ఉండగా, తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 870 ఫెయిర్ ప్రైస్ (చౌక) డిపోలు ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 29 వేల చౌక డిపో లు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 2019 వరకు (కిలోకు 80 పైసలు) క్వింటాలకు

రూ. 80 లు చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుండదని అప్పటి సీఎం గా ఉన్న చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే ముందు 20 పైసలు పెంచి (కిలోకు రూపాయి) క్వింటాలకు రూ 100 లు చొప్పున పెంచారని తెలుస్తోంది. 2019 నుంచి నేటి వరకు అదే రూపాయి కమిషన్ కొనసాగుతూ వస్తుందని డీలర్లు వాపోతున్నారు. ఈ మధ్యలో 2019 నుంచి 2024 వరకు అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం చౌక డిపో డీలర్ల పాలిట యముడుగా మారి మొత్తం డీలర్లను తొలగించి మొబైల్ డిస్పర్సింగు యూనిట్లను (ఎం డి యు) లను ప్రవేశపెట్టి వాటి ద్వారా ఇంటింటికీ రేషన్ బియ్యం పథకం ప్రవేశ పెట్టడం, రేషన్ బియ్యం ను ఇళ్ళ వద్దనే పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఆ ఐదేళ్లు చౌక్ డిపో డీలర్లకు ఎలాంటి బాధ్యతలు లేక, జీతభత్యాలు, ఆదాయము లేక డీలర్ల కుటుంబాలన్నీ రోడ్డున పడ్డా సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే 2024 ఎన్నికల ముందు డీలర్లకు కమిషన్ పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది.

అయితే , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 18 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ నేటికీ డీలర్లకు కమిషన్ పెంచే విధానాన్ని ఆలోచించకపోగా, తమ సమస్యలు చెప్పుకుందామని సీఎం వద్దకు, మంత్రుల పేషి కి, సంబంధిత శాఖ ఉన్నతాధికారుల పేషేకి వెళ్తున్నప్పటికీ వారి దర్శన భాగ్యం కల్పించడం లేదని రాష్ట్ర డీలర్ల సంఘం నేతలు, డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ పెంచకపోగా, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా డీలర్లకు ఇస్తున్న రూపాయి కమిషన్ బకాయిలను గత ఐదారు నెలల నుంచి చెల్లించడం లేదని డీలర్లు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం కమిషన్ చెల్లించాల్సిందని తెలుస్తుంది

## జగ్గంపేటలో ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 4:** జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు తన సిబ్బందితో కలిసి ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్ కి బానిస కాకూడదు అని ఫిట్ ఇడియా కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు బ్రో, శక్తి యాప్ గురించి వినూత్న పద్ధతిలో ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీలో భాగంగా ప్రజలకు వివరించారు.

# కన్నబాబు విమర్శల్లో వాస్తవం లేదు



### వైసీపీ పరిపాలన అంధకారమే : టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 4:**
కాకినాడ శశికాంత్ నగర్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పెరాబత్తుల రాజశేఖర్తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఒక జర్నలిస్టుగా అనుభవం ఉన్న వ్యక్తిగా అన్నీ తెలుసు అనుకున్నప్పటికీ, ఎటువంటి అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని హెచ్చరించారు.చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ విదేశీ పర్యటనలపై చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. కేవలం జగన్ మోహన్ రెడ్డి మెప్పు కోసం తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి అంధకారంలోకి నెట్టిందని నవీన్ ఆరోపించారు. చంద్రబాబును విమర్శించే అర్హత కన్నబాబుకు లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ మార్గంలో ముందుకు సాగుతుంటే తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.రూ.12 కోట్లతో నిర్మించిన ప్రజా వేదికను నాశనం చేసింది వైసీపీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో 25 వేల కిలోమీటర్ల రహదారుల విస్తీర్ణం తగ్గిందని, రూ.2 వేల పెన్షన్ను రూ.3 వేలకు పెంచేందుకు ఐదు సంవత్సరాలు పట్టిందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు సకాలంలో చెల్లించలేని పరిపాలన వైసీపీదని అన్నారు.పంచాయతీ నిధులు పంచాయతీ ప్రెసిడెంట్లు వినియోగించుకునే పరిస్థితి లేకుండా చేసి, గ్రామ పాలన వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది వైసీపీ ప్రభుత్వమేనని తెలిపారు. పంచాయతీ, పాఠశాల భవనాలకు పార్టీ రంగులు వేయడానికి రూ.4 వేల కోట్లు, కోర్టుల ఆదేశాలతో మళ్లీ ఆ రంగులు తొలగించడానికి మరో రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని ఆరోపించారు.స్థలాల సరిహద్దు రాళ్లపై, భూమి పాస్ పుస్తకాలపై జగన్ మోహన్ రెడ్డి చిత్రాలు ఎందుకు ముద్రించారని, ఇందుకు ఎంత ప్రభుత్వ ధనం వృథా అయ్యిందో కన్నబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు. 32 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం మంచి నిర్ణయమే అయినప్పటికీ, గ్రామాలకు దూరంగా అధిక ధరలకు భూములు కొనుగోలు చేసి భారీ అవినీతి జరిగిందని అన్నారు.ఎన్ఆర్జీసీ స్కీమ్ ద్వారా ఇళ్ల స్థలాల ఫిల్లింగ్లో కూడా వైసీపీ నాయకులు డబ్బులు కాజేశారని ఆరోపించారు. అసెంబ్లీలో 11 మంది సభ్యులు ఉన్నా వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని, ప్రజా సమస్యలపై ఎందుకు పోరాటం చేయడం లేదని ప్రశ్నించారు. ఐదేళ్లు తాడేపల్లి ప్యాలెస్ నుంచే పాలన సాగిందన్నది వాస్తవం కాదా? అని కన్నబాబును నిలదీశారు. జగన్ మోహన్ రెడ్డి పర్యటనల సమయంలో రహదారుల ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టింది వైసీపీ ప్రభుత్వమేనన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు అప్పుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి చేసి చూపిన నాయకుడు చంద్రబాబు నాయుడని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు 70 శాతం, రాజధాని నిర్మాణం 50 శాతం పూర్తయ్యాయని, తమ ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రతి రూపాయికి లెక్క చూపించగలమని స్పష్టం చేశారు. అసెంబ్లీ భవనాన్ని కూడా చంద్రబాబే నిర్మించారని గుర్తు చేశారు.201924 మధ్యకాలంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, తమ సొంత మద్యం బ్రాండ్ల ద్వారా వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో 90 శాతం నిరుపయోగంగా మారాయని, ఇది పూర్తిగా వైసీపీ హయాంలో జరిగిన అవినీతేనని జ్యోతుల నవీన్ తేల్చి చెప్పారు.

## ఎమ్మెల్యేను కలిసిన జగ్గంపేట సర్కిల్ పోలీసులు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 4:** మండలంలోని ఇర్రిపాక గ్రామంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఆదివారం జగ్గంపేట సర్కిల్ పోలీసులు కలిశారు. ఈ సందర్భంగా జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు, గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ ఎమ్మెల్యే నెహ్రూకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సర్కిల్ పోలీసులతో పలు అంశాలపై మాట్లాడారు.

## బాలయోగి స్టేడియం లో ఎమ్.ఎన్.వి షటిల్ టోర్నీ



**అమలాపురం, పెన్ పవర్, జనవరి 04:**అమలాపురం బాలయోగి స్టేడియంలో జరిగిన ఎమ్.ఎన్.వి. షటిల్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో డబుల్స్ టీమ్ వంటెద్దు నాయుడు, కుంపట్ల గోపి టీమ్ విజేతలుగా నిలిచారు. రన్నర్ గా కానూరి అరవింద్, ఉపద్రృష్ట విక్రం టీమ్ అందుకున్నారు. ఈ పోటిల్లో ఎం ఎన్ వి ప్రసాద్ , ముత్యాల బాబు, నల్లా శివ, బూరగాయల శివ, నల్లా రాంబాబు, స్టిక్కరింగ్ ప్రసాద్, జయంతి సురేష్, డాక్టర్ శ్రీధర్ లు పాల్గొన్నారు. ఎంపైర్లుగా నూకల వంశీ, నల్లా శ్రీను వ్యవహరించారు. విజేతలకు బహుమతి ప్రధానంచేసారు.

# పదోన్నతి పొందిన ఎస్ఐలకు సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 4:** జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో గత రెండు సంవత్సరాలుగా ఏఎస్సైలుగా సేవలందించిన బైరవ స్వామి మరియు కృష్ణారావులు సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎస్ఐ టి.రఘనాధరావు పదోన్నతి పొందిన ఎస్ఐలకు పూల మాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లాలో రౌడీ షీటర్లకు, గంజా, బ్లేడ్ బ్యాచ్ లకు కౌన్సిలింగ్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 4** :తూర్పుగోదావరి జిల్లా ఎస్పి డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రౌడీ షీటర్లకు, గంజా బ్యాచ్ , బ్లేడ్ బ్యాచ్ లకు సంబంధిత ఎస్.హెచ్.ఓ ల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి కేసుల్లో ఇన్వాల్వ్ అయినా సరే ఉపేక్షించేది లేదని, వారిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటామని పి.డి యాక్ట్ అమలు చేస్తామనిహెచ్చరించారు.
ఎవరు గంజాయి సేవించడం గాని విక్రయించడం గానీ చేయరాదని, గంజాయి వివిధ మానసిక శారీరక ప్రభావాలను కలిగి ఉంటుందన్నారు, మానసిక స్థితి సమయ భావం, ఏకాగ్రత, స్వల్పకాలిక జ్ఞాపకశక్తి బలహీనపడటం జరుగుతుందని, బలహీనమైన శరీర కదలిక ఉంటాయని సూచించారు.

## బదిరెడ్డి దొర రామ తులసి దంపతులు ముగ్గుల పోటీ..

గ్రామ సర్పంచ్ కర్రీ లక్ష్మి సరోజ గణేశులు చేతులమీదుగా విజేతలకు బహుమతులు..



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 4:** జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర రామ తులసి దంపతులు కోరుకొండ శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి ఎదురుగా ఉన్న విధులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి బదిరెడ్డి నాగేశ్వరరావు( పెద్ద దొర )76 జయంతి సందర్భంగా ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ ముగ్గుల పోటీలో మొదటి విజేతగా నాగు బండి నాగలక్ష్మి, రెండో విజేత భవ్య శ్రీ మూడో విజేత బడగల్లపాటి జ్యోతి ముగ్గుల పోటీ విజేతలుగా గెలిచారు. మరి ఈ ముగ్గులు పోటీలో పాల్గొన్న విజేతలకు కూడా బహుమతులు గ్రామ సర్పంచ్ లక్ష్మీ సరోజ గణేశులు చేతులమీదుగా బదిరెడ్డి దొర దంపతులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్రీ గణేష్, గరగ శ్రీధర్, బడగలపాటి శ్రీను, బదిరెడ్డి దొర, సుంకర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:editorpenpower @gmail.com

# రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడి అరెస్టు

★ జగ్గంపేట సర్కిల్ కార్యాలయానికి తరలింపు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 4:** వైజాగ్ నుంచి రావులపాలెం కాపు నాయకులకు మద్దతుగా ఆదివారం వెళ్తుండగా కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్గేట్ వద్ద రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షుడు గాది బాలాజీ, ఆయన వెంట ఉన్న అనుచరులను జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ పోలీసులు అరెస్టు చేసి జగ్గంపేట సర్కిల్ కార్యాలయానికి తీసుకొచ్చారు. దీంతో కొద్ది సేపు సర్కిల్ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం గాది బాలాజీ జగ్గంపేట మీడియాతో మాట్లాడుతూ కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి శ్రీకృష్ణదేవరాయులు పటంపై కాలుతో తన్నడం కాపులు, దళితులకు మధ్య చిచ్చు పెట్టడం అందరూ చూశారన్నారు. రావులపాలెం వెళ్లి శాంతియుతంగా కాపు కల్యాణ మండపంలో ప్రెస్ మీట్ పెట్టి విగ్రహం పెట్టిన వారికి సంపూర్ణ మద్దతు తెలపడానికి వైజాగ్ నుంచి బయలుదేరామన్నారు. అయితే అక్కడ లాండ్ ఆర్డర్ ఇబ్బంది అవుతుందని తమను జగ్గంపేట పోలీసులు ఇక్కడ ఆపేశారన్నారు. చిర్ల జగ్గిరెడ్డి గతంలో అధికారంలో ఉన్నప్పుడు కాపులపై వంగవీటి రంగా విగ్రహంపై చేసిన కుళ్లు కుతంత్రాలు తెలుసునన్నారు. ఖచ్చితంగా రావులపాలెం వచ్చి చిర్ల జగ్గిరెడ్డి సంగతి తేలుస్తానని బాలాజీ అన్నారు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి నా వంతు కృషి.

★ వైసీపీ నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి,పెన్ పవర్,జనవరి 4:**ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి తనవంతు కృషి చేస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. ఆదివారం ప్రత్తిపాడు మండలం గిరిజన గ్రామమైన బవురువాకలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు.

బవురువాక గ్రామానికి చెందిన పంచాయతీ పాలకవర్గ సభ్యులు గర్రి సంక్రుడు భార్య బేబీ ఇటీవల కాలంలో పెద్ద ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు విషయం తెలుసుకున్న మురళీకృష్ణంరాజు బేబీని పరామర్శించి ఆరోగ్య పరిస్థితుల్లో అడిగి తెలుసుకోవడమే కాకుండా, వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి జలుమూరి దుర్గ ఆరోగ్యం బాగోలేకపోవడంతో విషయం తెలుసుకున్న మురళీ కృష్ణంరాజు దుర్గను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి దుర్గ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ నిరుపేద గిరిజన కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఈ సందర్భంగా భరోసా కల్పించారు.

ఈకార్యక్రమంలో బవురువాక గ్రామ సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ,వైస్ సర్పంచ్ గెడ్డం వెంకటరమణ,బుర్రా కృష్ణ ,సతీష్ రాజు ,లోవరాజు,సింహాచలం ,సత్తిబాబు,అప్పారావు,రాంబాబు,శివ కుమార్,కన్నయ్యమ్మ,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,వైఎస్ఆర్సిపి నాయకులు,ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## మండలంలో నేడు ప్రత్యేక గ్రామసభలు



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 4:**గండేపల్లి మండలం 18 గ్రామాలలో సోమవారం ఉదయం నుండి ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడునని స్థానిక ఎంపీడీవో సత్య హరి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ వికసత్ భారత్ మరియు అజీ వికా మిషన్ అనే కొత్త చట్టం ద్వారా పారిశుధ్య రహిత గ్రామాలు గా తీర్చిదిద్దేందుకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సంపూర్ణ పారిశుధ్య నిర్మూలన కార్యక్రమం పై గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా పారిశుధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తప్పనిసరిగా ఆయా గ్రామాలలో ప్రజలు గ్రామసభలకు హాజరై విధంగా అధికారులు చర్య తీసుకోవాలన్నారు. ఉదయం గ్రామసభలు 10 గంటలకు ప్రారంభమవుతాయని ఆయా గ్రామాలలో ఎంపిక చేసిన మండల అధికారులు సమయానికి హాజరుకావాలని సూచించారు.

## రౌతులపూడిలో ఫిట్ ఇండియా ఉద్యమం



**రౌతులపూడి పెన్ పవర్ జనవరి 4:**29 ఆగస్టు 2019 న ఖేల్ దివస్ నాడు ప్రధాని నరేంద్ర మోడీ ఫిట్ ఇండియా ఉద్యమం ప్రారంభించాడు. మేజర్ ధ్యాన్ చంద్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం దేశ నలుప్రక్కల ఖేల్ దివస్ జరుపుతారు. ఇది ఒక దేశవ్యాప్త ఉద్యమం, ప్రజలు తమ రోజువారీ జీవితంలో శారీరక వ్యాయామం, క్రీడలను అభ్యాసం చేసి ఆరోగ్యంగా, దృఢంగా ఉండేందుకు దోహదపడుతుంది. ప్రతి మనిషి ఫిట్‌గా ఉండేందుకు రోజూ వ్యాయామాలు చేస్తూ ఒంట్లో అధికంగా ఉన్న కొవ్వును తొలగించుకోవాలి. అందుకోసం ఉద్దేశించినదే ఫిట్ ఇండియా ఉద్యమం. రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందుమాధవ్ ఐపీఎస్ వారి ఉత్తర్వులు ప్రకారం రౌతులపూడి పోలీసులు ఫిట్ ఇండియా కార్యక్రమం లో భాగంగా ఆదివారం సైకిల్ ర్యాలీని నిర్వహించారు , ఈ కార్యక్రమం లో రౌతులపూడి స్టేషన్ హౌస్ అధికారి వెంకటేశ్వర్లు తన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ద్వారా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా మత్తు దుర వ్యసనాలకు బానిస కాకూడదు అని, ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా రౌతులపూడి ప్రాంత యువకులకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ గురించి వినూత్నమైన పద్ధతిలో ప్రజలకు వివరించారు.

## నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు.



★ 400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం.

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 4:** నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్తిపాడు ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, పి శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కాకినాడ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి ఆదేశాల ప్రకారం స్థానిక ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ ప్రత్తిపాడు పరిధిలోగల ప్రత్తిపాడు మండలంలో కె మిర్తివాడ గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై విస్తృతంగా దాడులు నిర్వహించి 400 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేయడమే కాకుండా, ధర్మవరం గ్రామంలో నాటు సారాయి అమ్మకాలు దారులు పై దాడులు నిర్వహించి చిలకలపల్లి సత్యనారాయణ అనే వ్యక్తిని అరెస్టు చేసి ఐదు లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ప్రత్తిపాడు స్థానిక ప్రొహిబిషన్ &,ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శివ ప్రసాద్ తెలిపినారు.

ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ పున్నం వంశీ రామ్ పలువురు సిబ్బంది పాల్గొన్నారన్నారు.

## కాపుల మనోభావాలు దెబ్బతీసేలా మాజీ ఎమ్మెల్యే చిర్ల ప్రవర్తన.

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘ నేతలు.**



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 04;**మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కాపులను తన స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ప్రతిసారి మా మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం విమర్శించింది. ఈ మేరకు ఆదివారం మండలంలోని చొప్పెల్లలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ఆలమూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై జి.నరేష్ కు వారంతా మాజీ ఎమ్మెల్యే చిర్లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులకు వివరాలు వెల్లడించారు. రావులపాలెంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కాపు సంఘం ప్రయత్నించగా దానిని అడ్డుకొని అదే స్థానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం దారుణమన్నారు. ఇలా మహనీయుల విగ్రహాలతో ఆటలాడుకుంటూ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు రాజకీయం చేస్తున్నారని ఇది మీకు తగదన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మెర్ల గోపాలస్వామి,సలాది నాగేశ్వరరావు, భావన శ్రీను, నైనాల శ్రీరామచంద్రమూర్తి, దొండపాటి సుబ్బరాజు, కొత్తపల్లి కృష్ణ,సఖమల్ల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మోరంపూడి ఫ్లై ఓవర్ వద్ద హెల్మెట్ , సీటు బెల్ట్ ధారణపై అవగాహన

**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్ కుమార్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 4 :**జాతీయ రహదారి మాసోత్సవాలు 2026కు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసిందని, రోడ్డు ప్రమాదాలు దేశ జీడీపీపై 3 శాతం ప్రభావం ఉందని

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్ కుమార్ తెలిపారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేస్తున్న వారికి పూలు ఇచ్చి హెల్మెట్ ధరించాలని ఆయన అవగాహన కల్పించారు.

హెల్మెట్ ధరించిన వారికి అభినందన తెలియ చేస్తూ పూలు అందజేశారు.

జాతీయ రహదారి మాసోత్సవాలు 2026ను అనుసరించి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు సిహెచ్ సంపత్ కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక మోరంపూడి ఫ్లై ఓవర్ వద్ద జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో, పోలీసు శాఖ సిబ్బంది, ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులతో, స్వచ్ఛంద సంస్థలతో కలిసి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ , కారు నడిపే వారికి సీట్ బెల్ట్ ధారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ రహదారి మాసోత్సవాల సందర్భంగా ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రోగ్రామ్స్ రూపొందించినట్లు తెలిపారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, భద్రతా నియమాలు పాటించేలా చేయడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీపై సుమారు 3 శాతం వరకు ప్రభావం పడుతోందని తెలిపారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని, కేంద్ర ప్రభుత్వం ఇకపై ప్రతి ఏడాది నెల రోజుల పాటు జాతీయ రహదారి మాసోత్సవాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం దిశా నిర్దేశం చెయ్యడం జరిగిందన్నారు.

రవాణా శాఖ, పోలీసు శాఖ, ఆదిత్య కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ , నాలుగు చక్రాలు వాహనాలు నడిపే వారికి సీట్ బెల్ట్ ధారణ అవసరాన్ని తెలియజేసే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మోటార్ సైకిల్ నడిపే వారు హెల్మెట్ ధరించకుంటే రూ.1000, కారు నడిపే వారు సీటు బెల్ట్ ధరించకుంటే రూ.1500 అపరాధ రుసుము విధించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రమాదం జరిగే తీరును విద్యార్థులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు జి. ప్రణీత్ కుమార్, ఉమా మహేశ్వరరావు, కె. చైతన్య సుమ, ఆదిత్య కాలేజీ డైరెక్టర్ ఎస్.పి. గంగిరెడ్డి, ప్రిన్సిపల్స్ సీహెచ్. ఫణి కుమార్, ఎం. చంద్రశేఖర్, కె.వి. శ్రీరామ్, కె. సుధాకర్ పట్నాయక్, ఎఫ్ఎస్ఎస్ సభ్యుడు కె. సుధాకర్ పట్నాయక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు బి. రామకృష్ణ, బి. విమల, ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. కిరణ్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు డా. జి.వి.ఎస్. నాగేశ్వరరావు, ఆదిత్య కాలేజీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

## శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం వ్యాయామంతోనే సాధ్యం.

★ ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎస్ఐ,ఎస్ లక్ష్మికాంతం.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 4:** శారీరక దృఢత్వం,మానసిక ఆరోగ్యం వ్యాయామంతోనే సాధ్యమని ప్రత్తిపాడు ఎస్ఐ ఎస్ లక్ష్మికాంతం అన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తమ సిబ్బందితో కలసి ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ నుండి అల్లూరి సీతారామరాజు సెంటర్ మీదుగా చెక్ పోస్ట్ నుండి జాతీయ రహదారి మీదుగా రాచపల్లి అడ్డరోడ్డు వరకు వెళ్లి అక్కడ నుండి పోలీస్ స్టేషన్ కు చేరుకుని ర్యాలీ ముగించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ముఖ్యంగా యువత డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సైకిల్ తొక్కడం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరడమేకాకుండా అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుందన్నారు. "డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో" అనే నినాదం తో ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ లో భాగంగా ప్రత్తిపాడు మండల ప్రజలకు అవగాహనా కల్పిస్తున్నట్లు ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మి కాంతం తెలిపారు.

## ఏకకాలంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ.

ఆర్డీవో శ్రీకర్.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 04;**ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతనంగా అందిస్తున్న రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ఏకకాలంలో భూ యజమానుదారులందరికీ పంపిణీ చేస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ అన్నారు. మండలంలోని గుమ్మిలేరు, ఆలమూరులలో ఆదివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల యాజమాన్య హక్కులకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలపై రైతుల నుండి విమర్శలు వచ్చాయన్నారు. దీనిపై స్పందించిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపినట్లు ఈ మేరకు ఆచరణలోకి తీసుకొని వచ్చి రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన పాస్ పుస్తకాలను తిరిగి వెనక్కి తీసుకొని వాటి స్థానంలో నూతన పుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పట్టాదారు పాసు పుస్తకం మీద క్యూఆర్ కోడ్ ఉందని ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే మీ భూమి లొకేషన్ ఎక్కడ ఉందో తెలుస్తుందన్నారు. టెక్నాలజీని ఉపయోగించి డిజిటలైజేషన్ చేసి భూ యజమానుల హక్కులు పరిరక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు, తహసిల్దార్ ప్రకాష్ బాబు, వీఆర్వో వినాయకుడు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దగ్గరుండి వీధి బల్బులు వేయించిన ఎంపిటిసి నాగమణి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్తవీధి మండలం గూడెం కాలనీలో స్థానిక ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి దగ్గరుండి వీధి బల్బుల ఏర్పాటును చేపట్టారు.కాలనీలో రాత్రి వేళల్లో చీకటి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలియజేయడంతో స్పందించిన ఆమె వెంటనే చర్యలు తీసుకున్నారు. కొత్త బల్బులు ఏర్పాటు చేయించి వెలుగులు నింపారు.ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. వీధి బల్బుల ఏర్పాటు వల్ల కాలనీవాసులు భద్రతతో పాటు సౌకర్యంగా రాకపోకలు సాగించవచ్చని అన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వైసీపీ సీనియర్ నేత

* యల్లాజీకి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి రూ.5 వేల ఆర్థిక సాయం




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 04 :**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 32వ వార్డు వైసీపీ సీనియర్ నాయకుడు గరికిన యల్లాజీ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మానవతా దృక్పథంతో ముందుకు వ చ్చారు. యల్లాజీ మెడికల్ ఖర్చుల నిమిత్తం వా సుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధుల నుం చి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.
ఆదివారం యల్లాజీ నివాసానికి వెళ్లిన వాసుపల్లి గణేష్ కుమార్ ఆయనను పరామర్శించి, ఆరో గ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రమాదంలో కాలు విరిగిన యల్లాజీకి ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెడికల్ ఖర్చు లు, పూర్తిగా కోలుకునే వరకు వైసీపీ కుటుంబం తరఫున అండగా ఉంటామని భరోసా కల్పించా రు.దక్షిణ నియోజకవర్గంలోని పేద ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ సేవా భావాన్ని పలు వురు ప్రశంసించారు. వైసీపీ శ్రేణులను ఒక కు టుంబ సభ్యుల్లా భావిస్తూ, ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు ముందుండి సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తానని వాసుపల్లి పేర్కొ న్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భారత్, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి భాను మూర్తి, దక్షిణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుల శ్యామ్, వార్డు నాయకుడు కోటి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నిమ్మలపాలెంలో వైభవంగా హిందూ సమ్మేళన కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి 4:**మండలంలోని సంకాడ గ్రామపంచాయతీ నిమ్మలపాలెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అభయలింగేశ్వర దేవాలయం వద్ద హిందూ సమ్మేళన కార్యక్రమం వైభవంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ జిల్లా శరీరక ప్రముక్ జి.నాగబాబు హాజరై భారతమాత చిత్రపటాన్ని జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించడం అయినది. నాగబాబు మాట్లాడుతూ మన సంప్రదాయాన్ని సంస్కృతిని మన పిల్లలకి చిన్నతనం నుండే నేర్పాలని మనమందరము ఐక్యమత్యంగా ఉండాలని వారు సూచించారు,జిల్లా బౌద్ధప్రముక్ జీ.మోహన్ రావు హిందూ ధర్మాన్ని కాపాడుతూ మన గ్రామాన్ని మన రాష్ట్రాన్ని మన దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ఆయన తెలియజేశారు ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని రాష్ట్రాల్లో ప్రతి మారుమూల గ్రామాలలో ఈ యొక్క హిందూ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ దేశగిరి నాగులమ్మ,ఆలయ ధర్మకర్త మామిడి నాగేంద్ర, బాల వికాస్ జిల్లా కో కన్వీనర్ లక్ష్మణరావు, జీ.కే వీధి మండల ధర్మ ప్రచారకులు వీరమిస్టి వీరస్వామి,ఎస్.ఎస్.ఎఫ్ మండల అధ్యక్షులు మొట్టడం పెద్ద బాలరాజు, వివిధ ధార్మిక సంఘాల పెద్దలు వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో మహిళామూర్తులు,గ్రామ పెద్దలు మామిడి బాలయ్య మామిడి మురళీకృష్ణ డి. వీరన్నపడాల్,యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి సోమలింగం,పీసా కార్యదర్శి సింహాచలం,వివిధ గ్రామాల నుండి హిందూ బంధువులు భారీగా పాల్గొనడం జరిగింది

# నేడు 'మీకోసం'వేదికతో పాటు భూమి సమస్యలకు రెవెన్యూ క్లినిక్

* జిల్లా కలెక్టర్ (ఎఫ్ ఎసి)వై. మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 4**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న 'మీకోసం' (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్) తో పాటు, భూమి సమస్యలను పరిష్కరించేందుకు సోమవారం రోజున రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ (పూర్తి అదనపు బాధ్యతలు) వై. మేఘా స్వరూప్ తెలిపారు.ఈ రెవెన్యూ క్లినిక్‌ను జనవరి 5 (సోమవారం) ఉదయం 9.30 గంటలకు, జిల్లా కలెక్టరేట్‌లోని హాల్‌లో, 'మీకోసం' కార్యక్రమంతో పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ సోమవారం ఆయా మండలాల్లో నిర్వహించే 'మీకోసం' కార్యక్రమాలకు తహశీల్దార్లు రెవెన్యూ డివిజనల్ అధికారులు హాజరుకావాలని సూచించారు. వారి స్థానంలో డిప్యూటీ తహశీల్దార్లు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ క్లినిక్‌కు హాజరయ్యే అధికారులు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అవసరమైన రెవెన్యూ రికార్డులతో సిద్ధంగా ఉండాలని సూచించారు. భూమి సంబంధిత సమస్యలు, రికార్డుల సవరణ, మ్యూటేషన్, రీ-సర్వే తదితర అంశాలపై వచ్చిన వినతులను అక్కడికక్కడే పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
క్షేత్రస్థాయిలో కూడా జనవరి 5 సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ నుండి డివిజన్, మండల, మున్సిపల్, గ్రామ, వార్డు సచివాలయాల వరకు 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదికను యథావిధిగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో సంబంధిత డిప్యూటీ తహశీల్దార్ , రీ-సర్వే డిప్యూటీ తహశీల్దార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు.
ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, నమోదు చేసిన అర్జీల స్థితిగతులను తెలుసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమాచారం పొందవచ్చని తెలిపారు.
వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్రా' యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందించేందుకు 9552300009 వాట్సప్ నంబర్ ద్వారా అందుబాటులో ఉన్న 'మన మిత్రా' యాప్ ద్వారా 36 ప్రభుత్వ శాఖలకు చెందిన 700కు పైగా పౌర సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## నేటి నుండి పీ జీ ఆర్ ఎస్ సేవల పరిధి విస్తరణ



**ఏలూరు జనవరి 4 పెన్ పవర్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పై జీ ఆర్ ఎస్ సేవలను మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పీజీఆర్ ఎస్ సేవలను ఈ నెల 5 వ తేది నుంచి మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జనవరి, 5, వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్ ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,టోల్‌ఫ్రీ 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు

# నీరా ప్రాజెక్ట్ అమలు చేయాలి



వన సమారాధనలో ప్రభుత్వానికి గీత కులాల విజ్ఞప్తి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 04 :**నీరా ప్రాజెక్టును వెంటనే అమలు చేసి కొబ్బరి, తాటి రైతులు అలాగే గీత కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించాలని ఏత సంక్షేమ సేవా సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు అంగటి రాము ప్రభుత్వాన్ని కోరారు. విశాఖపట్నంలో గీత కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధన ఆత్మీయ సమ్మే ళనం కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధే లక్ష్యంగా నిర్వహించిన ఈ వన సమారాధనకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు గీత కులాలకు చెందినశెట్టి బలిజ, యాత, గౌడ, శ్రీ శయన, ఈడీగ వేలాది మంది పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు భీమిలి నియోజకవర్గం లోని ఆనందపురం నుంచి ముడసర్లోవ వరకు సుమారు 25 కిలోమీటర్ల భారీ ర్యాలీ నిర్వ హించారు. బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో ప్రజలు భారీగా తరలివచ్చి వన సమారాధనకు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అంగటి రాము మాట్లాడుతూ, గీత కులస్తులు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులకు పింఛన్ విధానం అమలు చేయాలని, మత్స్యకారులకు వర్తిం పజేసిన విధంగా గీత కార్మికులకు కూడా ప్రమా ద బీమా కల్పించాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, శాశ్వత అంగవైకల్యం చెందితే రూ.5 లక్షలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే వృత్తి విరా మ కాలంలో గీత కార్మికులకు జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గీత కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెల్లు బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన గీత కార్మికులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో గుర్తించాలని కోరారు. ఆర్థిక, సామా జిక, రాజకీయ రంగాల్లో యాత, శ్రీ శయన, శెట్టి బలిజ, గౌడ, ఈడీగ కులాలకు తగిన ప్రా ధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశాఖలో నిర్వహించిన వన సమారాధన ఆత్మీయ కల యిక ద్వారా గీత కులాల ఐక్యతను సమాజా నికి చాటడమే ప్రధాన ఉద్దేశం అని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈడీగ సంఘం అధ్య క్షుడు ఈడీగ వేణుగోపాల్, రాష్ట్ర బీసీ సమా ఖ్య అధ్యక్షుడు గుబ్బల బాబ్జీ, గౌడ సంఘం నాయకుడు పామర్తి జయప్రకాశ్తో పాటు భీమిలి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి గీత కులానికి చెందిన నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతపల్లి ఏఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు




* ఎంపీపీ కోరాబు అనుష దేవి
* గ్రామ సర్పంచ్ దూరియా లత

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 4 :-**చింతపల్లి మండలం ఎంపీపీ కొరాబు అనూష దేవి చింతపల్లి గ్రామ సర్పంచ్ దూరియా పుష్పలత ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సరం పురస్కరించుకొని చింతపల్లి ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు , శాంతి భద్రత పర్యవేక్షణలో పోలీస్ శాఖ చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీటీసీ2 చిందాడ జయలక్ష్మి కోఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వల్లి పాల్గొన్నారు

## దారేల బీటీ రోడ్డు మంజూరుకు జీసీసీ చైర్మన్ కు వినతి

* దారెల పంచాయతి సర్పంచ్ పాంగి పాండురంగస్వామి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 04.**ముంచంగిపుట్టు మండలంలోని దారెల పంచాయితీ దారేల నుండి కిలగడ వరకు అదేవిదంగా గన్నేడ జంక్షన్ నుండి వనభసింగి పంచాయతీ టోంగికోట వరకు బీటీ రోడ్డు మంజూరు చెయ్యాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించినట్లు దారేల పంచాయతీ సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దారెల నుండి కిలగడ వరకు రోడ్డు పూర్తిగా పాడైందని ప్రస్తుతానికి కనీసం రెండు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను కోరగా త్వరలో రోడ్డు మంజూరు చేయిస్తానని జిసిసి చైర్మన్ హామీ ఇచ్చారని సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో గడుతుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## వెల్కమ్ వంగవీటి రాధ : ప్రియాంక దండి



**విశాఖ పెన్ పవర్ జనవరి 4:**కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాపుల ఆరాధ్య దైవం వంగవీటి రంగా కుమారుడు, వంగవీటి రాధ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారాన్న వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోందని, అది నిజమైతే సంతోషంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తామని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఒక ప్రకటన విడుదల చేసారు. వంగవీటి రంగా చివరి వరకు కాంగ్రెస్ పార్టులోనే ఉన్నారు, ఆయన ఆత్మ ఎప్పటికి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటుంది, ఆయన కుమారుడు వంగవీటి రాధ కాంగ్రెస్ పార్టీ నుండే శాసనసభ్యుడిగా గెలుపొందారు, తరువాత వివిధ రాజకీయ పార్టీలు రాధను వాడుకున్నాయి తప్పా తగిన గౌరవం ఇవ్వలేదు, వంగవీటి కుటుంబం అనుబందం కాంగ్రెస్ తోనే ముడిపడి ఉందని, ఆయన తిరిగి సొంత గూటికి వస్తే గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటాం, పార్టీలో ఆయనకు తగిన గౌరవం కాంగ్రెస్ లో దక్కుతుంది, రాహుల్ గాంధీని ప్రధాని చేయడంలో రాధ కీలక పాత్ర పోషిస్తే రంగా ఆత్మ శాంతిస్తుంది, కాపులకు రాధ స్వయంగా న్యాయం చేయవచ్చు అని ప్రియాంక దండి అన్నారు, ఇప్పుడు వంగవీటి రాధ కాంగ్రెస్ పార్టీకి ఉంది, ఆయన వస్తే మనస్ఫూర్తిగా స్వాగతిస్తాం, కాపులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆమె గుర్తు చేసారు.